# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 20, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




## పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ


500 రూపాయల బోనస్ తో

పెరిగిన సన్న బియ్యం సాగు

రేషన్ బియ్యం రీసైక్లింగ్‌కు అడ్డుకట్ట

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

16వ పేజీలో...



# వైద్య ఆరోగ్య శాఖ.. లోగుట్టు!

## బ్లాక్ లిస్టులో 21 ఆస్పత్రులు

- 10 ఆస్పత్రులకే లైసెన్సులు రద్దు
- వైద్య అధికారులకు ఆస్పత్రి అడ్రస్లు తెలియదంట?
- రద్దు అయిన ఆసుపత్రులకు నోటీసులు ఎలా ఇచ్చారు?
- ఆ 11 ఆసుపత్రులను ఎందుకు మినహాయించారు?
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై సర్వత్ర చర్చ

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరు గందరగోళంగా తయారయింది. ఈ శాఖలో పనిచేస్తున్న అధికారుల పనితీరు ఎవరికి వారే ఇష్ట రాజ్యాంగ తయార యింది. అక్రమార్కులకు అండగా నిలిచే అధికారులే ఇక్కడ విధులు నిర్వహి స్తున్నట్లు తెలుస్తోంది. పాతదర్శకంగా తమ బాధ్యతలను సముద్రవంతంగా నిర్వర్తిం చాల్సిన వైద్య ఆరోగ్యశాఖలోని కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని ప్రైవేటు ఆసుపత్రు లకు వెన్ను దన్నుగా నిలవడం వారికి ముందస్తుగానే సమాచారాన్ని చేరవేయ టం, ఆస్పత్రిలో జరుగుతున్న తీరును బయటకు పక్కకుండా వారికి రక్షణ కవ చంగా నిలబడి అభయ హస్తం అందుకుంటున్న అధికారుల పనితీరుపై ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సీఎంఆర్ఎఫ్ బిల్లుల అవకతవకల అంశంలో సిఐడి, వైద్య ఆరోగ్యశాఖ చేసిన దర్యాప్తులో ఖమ్మం జిల్లాలో 21 ఆస్పత్రులు ఉన్నట్లు గుర్తించి వాటిని 2022 లో బ్లాక్ లిస్ట్ లో ఉంచారు. వాటికి సంబంధించిన వివరాలను ఆస్పత్రులవారీగా గతంలోని వెల్లడించారు.

**ఖమ్మం , ప్రభాతవార్త**

21 ఆస్పత్రులు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం తప్పుడు బిల్లులు అందజేసి అక్రమ మార్గంలో డబ్బులు పోగేసుకునేందుకు చేసిన ప్రయత్నాలకు ఉన్నత స్థాయి అధికారులు బ్రేకులు వేశారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ ఖమ్మం జిల్లాలోని 21 ఆస్పత్రుల్లో ప్రస్తుతం కేవలం 10 ఆస్పత్రిలోకే లైసెన్సులు రద్దు చేస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ ది హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ వెల్లడించింది. గత నెల 25వ తేదీన డిహెచ్ ఆదేశాలు జారీ చేస్తే, ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం ఈ నెల 18న ఆస్పత్రులకు నోటీసులు జారీచేసినట్లు ప్రకటించారు. నోటీసులు జారీ చేసినట్లు అధికారులు ప్రెస్ నోట్ ద్వారా ప్రకటించారే గానీ, ఆయా ఆస్పత్రులు

వివరాలు 2 లో..



8 వ పేజీలో...

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో

# పూర్తి ఏర్పాట్లు చేయాలి

రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**కొత్తగూడెం, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 202425 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి

## వ్యాపార విస్తరణ దిశలో సింగరేణి తొలి అడుగు విజయవంతం

16వ పేజీలో...

- ఇదే స్ఫూర్తితో ఇతర ఖనిజాల ఉత్పత్తికి ముందడుగు
- సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ అభినందనలు తెలిపిన సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నేతలు




## నేడు, రేపు మధిరలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం

రూ 72 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజలు



2వ పేజీలో...

## వైద్య ఆరోగ్యశాఖ లోగోట్టు !

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎక్కడున్నాయో?వాటి అడ్రస్ ఎక్కడుందో కూడా వారికి తెలియదం? డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి చెప్పే సమాధానాలు చూస్తుంటే ఆ శాఖ నిర్వహిస్తున్న పనితీరు పై అనేక అనుమానాలు తలెత్తక మానదు. ఆస్పత్రుల అడ్రస్లు తెలియనప్పుడు అవకతవకలకు పాల్పడినట్లు ఆయా ఆస్పత్రిలో ఎలా విచారణ చేశారు? వారికి నేరుగా ఎలా నోటీసులు అందజేశారో ఆ శాఖ ఉన్నతాధికారులే సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఉంది. 21 ప్రైవేటు ఆసుపత్రులలో సీఎంఆర్ ఎఫ్ బిల్లుల వ్యవహారం అక్రమం అని గుర్తించినప్పుడు వాటిని బ్లాక్ లిస్టులో పొందుపరిచినప్పుడు మిగిలిన 11 ఆస్పత్రులను ఎందుకు మినహాయించారో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల వద్ద సమాధానాలు లేకపోవడం విడ్డూరంగా ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. సంవత్సరాల తరబడి ఖమ్మం కేంద్రంగా విధులు నిర్వహిస్తూ పాతుకుపోయిన కొందరు అధికారులు ప్రైవేటు ఆసుపత్రులను నమ్ముకోని వాటికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ అభయహస్తం అందిస్తూ అక్రమార్కులకు కాపలా కాయడం ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. బ్లాక్ లిస్టులో పెట్టిన ఆసుపత్రులు ఇవే :అపెక్స్ హాస్పిటల్, ఇండస్ హాస్పిటల్, ఆద్య హాస్పిటల్, శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీకృష్ణ ఆస్పటల్, అర్క హాస్పిటల్, భార్గవ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెగా శ్రీ హాస్పిటల్, డాక్టర్ జె ఆర్ ప్రసాద్ హాస్పిటల్, గ్లోబల్ హాస్పిటల్, మ్యాక్స్ కేర్ హాస్పిటల్, న్యూ అమృత హాస్పిటల్, ఆరెంజ్ హాస్పిటల్, శ్రీకర హాస్పటల్, శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీలేఖ హాస్పటల్, సురక్ష హాస్పిటల్, సుజాత హాస్పిటల్, వైష్ణవి హాస్పటల్, వెంకటేశ్వర హాస్పిటల్ ల ను బ్లాక్ లిస్టులో ఉంచారు. ఆయా ఆస్పత్రులలో సీఎం ఆర్ ఎఫ్ బిల్లులు నకిలీలు అందించినట్లు దర్యాప్తు బృందం గుర్తించి ఆయా ఆస్పత్రులను గతంలోనే బ్లాక్ లిస్టులో ఉంచినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జాబితాను విడుదల చేశారు. వీటిలో కేవలం 10 ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ లను రద్దు చేస్తూ నోటీసులు జారీ చేయటం, ఆయా ఆస్పత్రులను మూత వేయటం వంటి చర్యలకు దిగడం ఇప్పుడు చర్చిని అంశంగా మారింది. మిగిలిన ఆస్పత్రులను ఎందుకు మినహాయించారో సంబంధిత అధికారుల వద్ద సమాధానాలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి.సంవత్సరాల తరబడి ఆస్పత్రులు కొనసాగుతుంటే కనీసం రెనువల్స్ కూడా ఆస్పత్రుల నుంచి వసూళ్లు చేయలేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారింది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఇటు ఆస్పత్రులు అటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు సర్కార్ కు చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా ఉందని పలువురు భావిస్తున్నారు. ప్రభుత్వం కు ఆదాయం రావాల్సిన మార్గాలను అడ్డుపడుతూ సంవత్సరాల తగబడి కనీసం రెన్యువల్స్ రుసుము వసూలు చేయలేక పోవటం వైద్య సిబ్బంది నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా వెల్లడవుతుంది. కోట్ల రూపాయల సొమ్ము పోగేసుకుంటున్న కూడా ఆస్పత్రి నుంచి ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుము చెల్లించకుండా ఎగనామం పెడుతున్న కూడా వాటిపై చర్యలు తీసుకోలేకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. సిఐడి అధికారులు దర్యాప్తు చేస్తున్న కూడా తమకేమీ పట్టనట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వ్యవహరించడం, ఇష్టానుసారంగా కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న కనీసం పర్యవేక్షణ చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు అధికారులు మరికొందరు సిబ్బంది పనితీరుపై అనేక అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ తక్షణమే వారి పనితీరు పై తగిన చర్యలు చేపట్టి ఆ శాఖను గాడిలో పెట్టేందుకు తగిన చికిత్స చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు.

# నేడు, రేపు మధిరలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం

**రూ 72 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజలు**

**21న మెగా జాబ్ మేళా ను ప్రారంభించనున్న భట్టి**

**మధిర ఏప్రిల్ 19 ప్రభాతవార్త**



కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు గాను మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆది సోమవారాల్లో మధురలో పర్యటించనున్నారు. ఆదివారం తొలుత మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో వైరా నదిపై రూ. 4.71 కోట్లలతో నిర్మాణం చేయనున్న చెక్ డ్యాం పనులకు శంకుస్థాపన చేస్తారు. గ్రామంలోనే రూ.5 కోట్లలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. అదే గ్రామంలో రూ 11.38లతో నూతన ఐటిఐ కళాశాల భవన సముదాయానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. ఆ తర్వాత మహాదేవపురం గ్రామానికి చేరుకుని వైరా రివర్ పై మహాదేవపురం వద్ద రూ. 12.14.95 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడి నుంచి రాయపట్నం గ్రామానికి చేరుకుంటారు. వైరా రివర్ కుడి కాలువపై రాయపట్నం గ్రామం వద్ద రూ.19.06 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకుని భోజన విరామం అనంతరం అంబారుపేట గ్రామంలో మధిర నుంచి ములుగుమాడు వయా నిదానపురం గ్రామం వరకు రూ. 20 కోట్లతో విస్తరిస్తు!!న్న ఆర్ అండ్ బి రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారు. అనంతరం మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని ఏరియా బ్లాక్ కమిటీ నాయకులతో సమావేశం అవుతారు. ఈనెల 21న మెగా జాబ్ మేళా మధిర నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంగా 80 కంపెనీలతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారధ్యంలో రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ వేదికగా జరగనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరవుతారు. 5000 మందికిపైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పించడానికి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించి నిరుద్యోగులతో ఇంట్రాక్షన్ అవుతారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుంచి సుమారు 80 కంపెనీలు ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయి. ఆయా కంపెనీలు ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తాయి. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొంటారు

## ఇంకుడు గుంత ఏర్పాటు

**దమ్మపేట,రూరల్,ఏప్రిల్ 19, ప్రభాతవార్త ;**



మండల కేంద్రలోని గిరిజన భాలుర హాస్టల్‌కి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక హాస్టల్ లో వాడిన నీళ్ళు హాస్టల్ ఎదురుగా డ్రైనేజీలోకి వ్చ అవి బయటకు వేళ్ళే మార్గం లేక డ్రైనేజీ నిండి మురుగు నీటితో దుర్వసన వెదజల్లుతుంది. దుర్వసన,దోమలతో భాలురకు,బాటసారులకు ఇబ్బందిగా మారింది.హాస్టల్ ముందు ఉన్న డ్రైనేజీ పరిస్థితిని గమనించిన పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి వెటనే ఇంకుడు గుంత ఏర్పాచేయాలని నిర్ణయించి ఎంజిఎన్ఆర్‌జిఎస్,పంచాయతీ నిధులతో గిరిజన భాలుర హాస్టల్‌లో ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు.ఇంకుడు గుంత ఏర్పాటుతో భాలుర అరోగ్యం,పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయి.ఇంకుడు గుంత ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శిని జిల్లా కలెక్టర్ అభినందించారు.ప్రజలు మురుగు నీరు డ్రైనేజీలోకి కాకుండా తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవలని పంచాయతీ కార్యదర్శి సూచించారు.

## నేలకొండపల్లిలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్తః**



నేలకొండపల్లి గ్రామం నందు ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రైస్తవులు శనివారం రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించారు. క్రీస్తు ప్రేమను, శాంతి సందేశాన్ని ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు క్రైస్తవ సంఘం నాయకులు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రేమ, మానవత్వం, శాంతి విలువలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ప్రేరణగా నిలుస్తాయని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రైస్తవులు, పాస్టర్‌లు పాల్గొన్నారు.




## బిజెపి పాలకుల విధానాలు అప్రజాస్వామికం....

**డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్**

**నగరంలోని పలు డివిజన్లో భారీ ర్యాలీ**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

బిజెపి పాలకుల అప్రజాస్వా మిక విధానాలను తిప్పి కొట్టాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ , ఖమ్మం నగర అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి పాలకులు ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగరంలో నిర్వహిస్తుంది.ఖమ్మం నగరం 46,48, డివిజన్లో లో కార్పొరేటర్ క్నన్న వైష్ణవి ప్రసన్న కృష్ణ, వీతీది నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షుడు ఎస్.కె.రజ్జి, 48 డివిజన్ అధ్యక్షుడు , ఏఎంసి అధ్యక్షుడు యాలగర్ల హనుమంతరావు , డైరెక్టర్ బోజడ్ల సత్యనారాయణ, మాజీ వార్డ్ కౌన్సిలర్ సింగం అంజయ్య, ఆళ్ల సాయికిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలను నిర్వహించింది. జూబ్లీ క్లబ్ నుండి రామాలయం గుడి వరకు... ర్యాలీ కొనసాగింది. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు, యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన ఈ నిరసన కార్యక్రమాలు జరిగాయి.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలతో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నగర మేయర్ పునకొల్లు నీరజ ,ఎక్స్ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం , జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొత్త సీతారాములు ,జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను సన్మానించిన మున్నూరు కాపు సంఘం సభ్యులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:**



మణుగూరు ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) లో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మండల మున్నూరు కాపు సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు సంక్షేమ సంఘం కళ్యాణ మండపం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్న విషయాన్ని వివరించి అక్కడే బోరును ఏర్పాటు చేయడానికి నిధులను మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వన్నం కృష్ణ మోహన్,గాండ్ల సురేష్,మామిడిపల్లి సీతారాములు,ఎడవల్లి వెంకటయ్య, గాజుల రమేష్,మల్లె మొగ్గల రంగారావు,మర్రి సారంగపాణి, శివయ్య, దాచేపల్లి శ్రీనివాస్, గాండ్ల మల్లయ్య, భువనగిరి శివ సైదులు, పోట్ల ముత్తయ్య,ఏనుగుల శ్రీనివాస్, మిరియాల భాస్కర్, పులిశెట్టి బాబు, తుపూడి శ్రీనివాస్, ప్రసాద్, అడపాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో, వాహనాలకు అంతరాయం కలిగిస్తున్న వ్యక్తులకు జరిమానా...

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 19 – ప్రభాతవార్త:**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పలువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు శనివారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... పాల్వంచ టౌన్ ఎస్ఐ డి. రాఘవయ్య వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక్కరు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా అతనిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా అతనిని కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి కేసులో నేరం అంగీకరించి జరిమానా చెల్లించాడు. మరియు కొత్తగూడెం త్రీటౌన్ ఎస్ఐ పురుషోత్తం వాహన తనిఖీ చేయుచుండగా ముగ్గురు వ్యక్తులు అతిగా మద్యం తాగి వాహనాలు నడుచుండగా బ్రీతి ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్టుగా రుజువుగా కొత్తగూడెం కోర్టులో ప్రవేశపెట్టగా వారు నేరం అంగీకరించగా ముగ్గురు జరిమానా చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.కె మధార్ వాహన తనిఖీ చేయుచుండగా మద్యం త్రాగే ఒక్కరు వాహనములు నడుపుచుండగా అతనిని పరీక్షించగా మద్యం తాగినట్టు రుజువు కాగా అతనని కోర్ట్ లో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించినతను జరిమానా చెల్లించారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్సై. జి.విజయ తనిఖీ చేయుచుండగా ముగ్గురు మంది వ్యక్తులు వాహనాల రాకపోకలకు అంతరయం కలిగిస్తుందున కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించగా ముగ్గురికి జరిమానా విధించారు.

## పల్లిపాడు ఉన్నత పాఠశాలలో దొంగల బీభత్సం..

**- లక్షా 83 వేల సామాగ్రి అపహారణ**

**కొణిజర్ల ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

మండల పరిధిలో గల పల్లిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు ఆఫీస్ రూమ్ తలుపు పగలగొట్టి విలువైన కంప్యూటర్లు, బ్యాటరీస్, ప్రింటర్, మైక్ సెట్ తదితర వస్తువులు అపహారించినారని, వీటి విలువ సుమారు 1,83,000 వేలు ఉంటుందని ఆ పాఠశాల హెడ్ మాస్టర్ కె సుజాత తెలిపారు.తాము యధావిధిగా శనివారం పాఠశాలకు వచ్చి ఆఫీస్ రూమ్ తెరుద్దామని వెళ్లగా అప్పటికే తాళ్లం పగలగొట్టి ఉండడం గమనించి చుస్తే విలువైన సామాన్లు దొంగిలించి నట్లు నిర్ధారించుకుని వెంటనే సంబందించిన కొణిజర్ల పోలీస్ వారికి సమాచారం అందించగా, హుటా హుటిన ఘనంగా స్థలానికి చేరుకున్న ఎస్సై , సిబ్బంది దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించినారు,



ఈ సందర్భంగా ఎస్సై జి సూరజ్ మాట్లాడుతూ ఇట్టి ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామని తెలిపి, పాఠశాల దేవాలయం లాంటిదని, దాని ద్వారా ఎంతోమంది మేధావులను ప్రపంచానికి అందించిందని, అందులో ప్రతి ఒక్కరు విద్యా బుద్దులు నేర్చుకోని ఉమ్నత శిఖరాలకు చేరుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవడం మాత్రమే కాక సమాజ ప్రగతికి తోడ్పాటవుతారని కిర్తించి, అలాంటి పాఠశాలలోనే దొంగతనం చేయడం దురదృష్టకరమని అట్టిది సమాజానికి ఛీడవంటిదాని తెలిపారు.

## రూ.2.31 కోట్ల విలువ చేసే గంజాయి పట్టివేత






**- వివరాలు వెల్లడించిన సిఐ కరుణాకర్**

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**

రూ.2.31కోట్ల విలువ చేసే నిషేదిత గంజాయిని లారీలో సరిహద్దులు దాటిస్తుండగా స్థానిక పోలీస్‌లు పట్టుకోవడం జరిగింది. ఈ మేరకు గంజాయి తరలిస్తున్న నిందితులను, స్వాధీనం చేసుకున్న గంజాయిని, లారీని శనివారం మీడియా ముందు హాజరు పరిచారు. సిఐ కరుణాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ఎస్ఐ యయాతి రాజు తన సిబ్బందితో స్థానిక లక్ష్మీతుసలి పేపర్‌బోర్డు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా జంగారెడ్డిగూడెం వైపు నుండి వస్తున్న ఎంపి09హెచ్‌హెచ్ 8811 నెంబర్ గల లారీని అనుమానంతో ఆపి అందులో ఉన్న ముగ్గురు వ్యక్తులను విచారించారు. అట్టి లారీని తనిఖీ చేయగా 216 గంజాయి ప్యాకెట్‌లు గుర్తించి లారీ నడుపుతున్న ముఖేష్ సూర్య వంశీని, పక్కన కూర్చున్న రాజేష్ గుర్జార్, సాలగ్రామ్ అనే ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించారు. ముఖేస్ సూర్య వంశీ శంకర్ సింగ్ అనే వ్ యక్తి ద్వారా ఒక గంజాయి రవాణా డీల్ ఒప్పుకొని విజయనగరం నుండి మధ్యప్రదేశ్‌లోని అగర్ మాల్యా ప్రాంతానికి గంజాయి చేర్చితే రూ.5లక్షలు ఇచ్చే విధంగా మాట్లాడుకున్నారు. ముఖేష్ తన స్నేహితుడయని రాజేష్ గుర్జార్‌తో చెప్పి సాలగ్రామ్‌తో కలిసి గంజాయి రవాణా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. రాజేష్ లారీలో గంజాయి రవాణా చేస్తూ అశ్వారావుపేటలో పోలీస్‌లకు పట్టుబడ్డారు. 216 ప్యాకెట్‌లు కలిపి దాదాపు 464 కేజీలు ఉండగా దీని విలువ రూ.2.32కోట్ల వరకూ గల గంజాయి, లారీని, ఆరు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై, ఇట్టి రవాణాకి డీల్ ఏర్పాటు చేసిన ఠాకూర్‌పై, గంజాయి వ్యాపారి సోమనాథ్‌పై, సహకరించిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐలు యయాతి రాజు, సాయి కిషోర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## మట్టి లారీల పట్టివేత

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త;**

బూర్గం పహాడ్ మండల పరిధిలోని టేకుల చెరువు కొత్త తండా వెళ్లే దారిలో సీతారామ ప్రాజెక్ట్ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు లారీలను సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అజ్మీర గణేష్ నాయక్ పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ విషయంపై ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం టేకుల చెరువు కొత్త తండా కు వెళ్లే దారిలో సీతారామ ఇరిగేషన్ కాలువ వద్ద అనుమతి లేకుండా ముసలిమడుగు, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన వ్యక్తులు అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తుండగా లారీలను ఏ ఈ గణేష్ నాయక్ పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించారు .ఎస్ఐ రాజేష్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**బూర్గం పహాడ్ ,ఏప్రిల్ 20 , ప్రభాతవార్త**

మండలం కేంద్రంలోని కొల్లు ప్రాంతం లో ప్రమాదవశాత్తు ఎడ్ల బండిని దాటబోయి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి చనిపోయిన సంఘటన శనివారం చోటుచేసుకుంది . ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం సీతారామ నగర్ చెందిన కొమ్ము నాగేశ్వరరావు(44),భార్య రాజేశ్వరి లు సారపాక నుండి తన బంధువుల ఇంటి నుండి వారి మోటార్ సైకిల్ పై తన స్వగ్రామమైన సీతారామ సీతారామ నగరం వస్తుండ గా బూర్గంపహాడ్ గ్రామ శివారు ప్రాంతానికి వచ్చేసరికి ఎదురుగా వెళ్తున్న ఎడ్ల బండిని దాటపోయి ప్రమాదవశాత్తు ఎడ్ల బండిని ఢీకొని రోడ్డు పై పడిపోగా ఛాతికి బలమైన దెబ్బలు తగలడంతో తక్షణమే 108 వాహనంలో భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు అప్పటికే అతను చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు ఈ మేరకు మృతుడి కుమారుడు కొమ్ము నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రాజేష్ తోపాటు అదనపు ఎస్ఐ నాగ బిక్షం దర్యాప్తు చేపట్టారు.

# నేరాలు-దారుణాలు

## పాల వ్యాను ఢీకొని వ్యక్తి మృతి

**పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 19:**

పాల వ్యాను ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో శనివారం చోటు చేసుకొంది.ఎస్ ఐ రాజ్ కుమార్ తెలిపిన వివరాల సీతారాంపురం గ్రామానికి చెందిన కోడి రెక్కల నరసింహారావు శనివారం తెల్లవారుజాము నతన పెద్ద కొడుకు కోడి రెక్కల స్వామి ఇంటి కి ఎల్చిరెడ్డిపల్లి గ్రామం నడుచుకుంటూ రోడ్డుపై వెళుతుండగా బయ్యారం హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద వెనక నుండి పాల వ్యానును నడుపుకుంటూ వస్తున్న డ్రైవర్ పొడి శెట్టి నాగరాజు మణుగూరు అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి నరసింహారావును వెనక ఢీ కొట్టారు.రోడ్డు పై పడి తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మరణించినాడు. మృతునికి నలుగురు కొడుకులు,పెద్దకొడుకు స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు అయన తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

**కూసుమంచి, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త) :**

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని గాయపడిన ఘటనలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓవ్యక్తి మృతిచెందిన ఘటన కూసుమంచి మండలంలోని పోచారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు...పోచారం గ్రామానికి చెందిన నందిగామ శ్రీనివాసరెడ్డి (54) ఏప్రిల్ 16న బుధవారం తన మోటర్ సైకిల్ టీఎస్ 04 ఈడబ్ల్యూ 8216 పై కూసుమంచి వచ్చి, తిరిగి పోచారం వెళుతుండగా కూసుమంచి ఫైర్ స్టేషన్ సమీపంలో పాలేరు వైపునుంచి కూసుమంచి వైపు వస్తున్న మోటార్ సైకిల్ టీఎస్ 04 ఈఆర్ 1671పై అతివేగంగా వస్తూ, అజాగ్రత్తగా వాహనం నడిపి శ్రీనివాసరెడ్డి మోటార్ సైకిల్ ను ఢీకొట్టగా శ్రీనివాసరెడ్డి తలకు బలమైన గాయం అయింది. చికిత్స నిమిత్తం ఖమ్మం ఆరోగ్య ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించాడు. ఇదే విషయంపై మృతుని కుమారుడు నందిగామ ప్రశాంత్ రెడ్డి కూసుమంచి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు స్వీకరించిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. యాక్సిడెంట్ చేసిన వ్యక్తి జీళ్లచెరువు గ్రామానికి చెందిన గుండు సాయికుమార్ గా తేలిందని, దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ఎస్సై నాగరాజు శనివారం తెలిపారు.

## ప్రమాదవశాత్తు గోదావరి నీటిలో మునిగి యువకుడు మృతి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



ప్రమాదవశాత్తు యువకుడు గోదావరిలో నీటిలో మునిగి మృత్యువాత పడిన ఘటన శనివారం భద్రాచలంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ... పట్టణంలోని ముదిరాజ్‌బజార్‌కు చెందిన మంగ అనే మహిళ తన కుమారుడు అయిన హర్షవర్ధన్(15)ను స్మశానం వాటిక సమీపంలోని గోదావరి నది ఒడ్డున బట్టలు ఉతకడానికి రాగా ... మంగ బట్టలు ఉతుకుతున్న క్రమంలో హర్షవర్ధన్ స్నానం చేసి వస్తానని గోదావరిలోకి దిగి లోతు అంచనా వేయకుండా నీటిలో మునిగిపోయాడు. గమనించిన తల్లి మంగ బిగ్గరగా అరవడంతో సమీపంలో ఉన్న గత ఈతగాడు కరుకు ప్రసాద్ బోటు సహాయంతో గాలించసాగారు. 20 నిమిషాల అనంతరం హర్షవర్ధన్ విగతజీవిగా తేలాడు. దీంతో సమాచారం అందుకున్న పట్టణ ఎస్సై రామకృష్ణ సంఘటన ప్రదేశానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. కాగా మృతుడికి ఒక చెల్లి ఉంది.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం, ఎమ్మెల్యే డా.తెల్లం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :





రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏఐసీసీ సభ్యుడు మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో శనివారం పాత మార్కెట్‌లోని మహాత్మ గాంధీ కూడలి నుండి అంబేద్కర్ కూడలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు పొదెం వీరయ్య, డా.తెల్లం వెంకట్రావు,తెలంగాణ రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రెటరీ మరియు భద్రాచల నియోజకవర్గ కో.ఆర్డినేటర్ ప్రమోద్ ఆధ్వర్యంలో పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులను అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్గ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికి సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని,ఇటీవల పరిణామాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మనగాడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారని.ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికి సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు. రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సమ్మిదాన కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# గిరిజనలంటే చిన్న చూపా

**-40 సంవత్సరాలుగా నివాసముంటున్న**

**-జరుపులా నాగమ్మ**

బూర్గంపహాడ్ /సారపాక, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:

గిరిజనలంటే చిన్న చూపా ... ఒక గిరిజన మహిళనైన తాను40 సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువు కోసం వచ్చి నివాసం ఉంటున్నానని జరుపల నాగమ్మ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె తో పాటు బంజారా యూత్ సభ్యులు పలువురు మాట్లాడుతూ నాలుగైదు సంవత్సరాలు కిరాయికుంటూ కూలి పని చేసుకుంటూ తన ముగ్గురు పిల్లల్ని పోషించుకుంటూ సుమారు 40 సంవత్సరాల క్రితం భూమి కొనుక్కొని ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకున్నామని తెలిపారు. ఇంటికి గ్రామపంచాయతీ వారు ఇంటి నెంబర్ 522 కేటాయించారని ప్రతి సంవత్సరం ఇంటి పన్ను కడుతున్నామని, కరెంటు మీటర్ కూడా ఉందని తెలియజేశారు. తను నివాసం ఉంటున్న ఇంటిపై తనకు సర్వహక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. కొంతమంది గిరిజనేతరులు సంగం పేరు పెట్టుకుని ఒక గొప్ప మహా నాయకుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ను రాత్రికి రాత్రే (అర్ధ రాత్రి సుమారు రెండు గం టలకు) సమయంలో తీసుకువచ్చి గిరిజన మహిళ ఇంటి ముందు పెట్టి దౌర్జన్యం చేస్తు రెండు సెంట్లు భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగంలో అంబేద్కర్ ఇచ్చిన హక్కులను అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి కాలరాయాలని చూస్తున్నారని అన్నారు.



ఈ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా ఎస్సీలు, ఎస్టీలు కలిసి మెలిసి ఉంటుంటే మూడు నాలుగు సంవత్సరాల క్రితం వచ్చినవారు వారి వ్యాపారానికి ఎక్కడ అడ్డుపడతారో అనే ఉద్దేశంతో కొంతమందిని రెచ్చగొట్టి కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు. ఈ 1/70 యాక్ట్ ఏజెన్సీ ఏరియా ఈ ఏరియాలో జీ+2 మాత్రమే ఇల్లు కట్టుకోవాలి . అది కూడా ఇక్కడ గిరిజనులకే హక్కు ఉంటుంది అయినా దానికి మేము ఎప్పుడు అడ్డుపడలేదు అని అన్నారు. కొంతమంది గిరిజనేతర్లు 3,4, 5 అంతస్తులు వరకు కట్టుకుంటున్నారు వారు కాంప్లెక్స్ లు కడుతున్నారు, అద్దెలకి ఇస్తున్నారు అటువంటి వారిపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనకాడుతున్నారని అన్నారు. ఇంకా కొంతమంది అయితే స్థలం కనబడితే చాలు , కబ్జా చేయడం , రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం , అమ్మడం, లేదా విగ్రహాలు పెట్టి ఆపడం . అధికారులు ఇటువంటి వాటిపై చర్య తీసుకోవాలి అని అన్నారు. సారపాక లో 1/70 యాక్ట్ ఏజెన్సీ ఏరియా సారపాక లో గిరిజనులు మాత్రం తను నివసించడానికి ఇల్లు మాత్రం కట్టుకోకూడదు . అలా కట్టుకుంటే భూ కబ్జాదారులు అని కాంప్లెక్స్ కడుతున్నారని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని వాపోయారు. దయచేసి అధికారులు ఇప్పటికైనా గిరిజన మహిళకి న్యాయం చేసి వారి ఇంటి నిర్మాణానికి ఎటువంటి అభ్యంతరం పెట్టకుండా చూడాలని వేడుకున్నారు. సారపాక పంచాయతీ లో ప్రభుత్వ భూమిని గుర్తించి అందులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని దానికి తమ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగమ్మ, రాము, జరుపుల కళావతి, రాంబాబు చిరంజీవి ,సురేష్, శంకర్ ,ఏసు, విక్రమ్ ,గణేష్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో మరోసారి సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



MD SANA THABASSUM | MOTHUKURI SRI TEJA | KAVURU JAHNAVI

శుక్రవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 20 25 ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి మరోసారి సత్తా చాటారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన ఎండి సన తపస్సు ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 27 851 సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. అంతేకాకుండా మోతుకూరి శ్రీ తేజ 35 828 ర్యాంకు సాధించి సత్తా చాటగా, కొవ్వూరు జాహ్నవి సైతం ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి లో 44 598 ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా లిటిల్ ప్రవర్తి విద్యా సంస్థల ఆవరణలో జరిగిన అభినందన సభలో విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస ప్రసాద్ బాబు, కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబులు మాట్లాడుతూ.. మొదటి దశ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు నేడు విడుదల చేసిన ఫలితాలను సైతం సత్తా చాటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అగ్రస్థానంలో నిలిచారని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు నిరంతర పరివేక్షణ వ్యక్తిగత శ్రద్ధతో ప్రతి సంవత్సరం జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలను లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు సాధిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ ఫలితాలతో తమపై ఉన్న బాధ్యత మరింత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించి ఈ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమైన విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందించారు.

# భద్రాచలం లైన్స్ క్లబ్ అధ్యక్షురాలుగా కమల రాజశేఖర్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం లైన్స్ క్లబ్ 2025 - 26 సంవత్సరానికి అధ్య క్షులుగా పి.కమలా రాజశేఖర్‌ని లైన్స్ క్లబ్ సభ్యులు శనివా రం ఎన్నుకున్నారు. ఈ ఏడాది మే నెల వరకు ప్రస్తుత అధ్యక్షులు రామలింగేశ్వరరావు కొనసాగనుండగా జూన్ 1వ తేదీ నుండి ప్రారంభమయ్యే లైన్ స్టిక్ సంవత్సరానికి కమల రాజశేఖర్ ఎన్నికయ్యారు. భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ రాజశేఖర్ సతీమణి కమలా రాజశేఖర్. లైన్స్ క్లబ్ అధ్యక్షురాలుగా ఎన్నికైన కమల రాజశేఖర్ సామాజిక సేవలో ముందుండి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. జీయర్ మఠం నిర్వాహకులుగా, శివానంద ఆశ్రమం సభ్యులుగా పని చేస్తూ పట్టణంలోని ఏ సామాజిక కార్యక్రమం జరిగిన ముందుండి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారు. ప్రస్తుత అధ్యక్షులు సిహెచ్ రామలింగేశ్వర రావు కమల రాజశేఖర్ పేరును ప్రతిపాదించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా కమల రాజశేఖర్ మాట్లాడుతూ సభ్యులందరూ తనపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను తూచా తప్పకుండా అమలు చేసి లైన్స్ క్లబ్ భద్రాచలం కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకుని రావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే సభ్యులందరూ ఎన్నుకున్నట్లుగానే ఏడాది అంత తనకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ నేతలు యోగి సూర్యనారాయణ, అలుసుమిల్లి జగదీష్ ,హరిచంద్ర నాయక్, సీతారాం రెడ్డి, జివిస్ శంకర్రావు, పరిమి సోమశేఖర్, జక్కం ప్రసాద్, గాదె మాధవరెడ్డి ,వివేకానంద, నక్క వెంకన్న, కృష్ణ చారి, అనుగోజు నర్సింహాచారి, ఉమామహేశ్వరరావు, సిద్దారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా విరమణ సన్మాన కార్యక్రమం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం ఎంపీపీఎస్ అంజుబాక పాఠశాల నందు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న మోతుకూరి సావిత్రికు శనివారం పదవి విరమణ సందర్భంగా దుమ్ముగూడెం పాఠశాల కాంప్లెక్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో సున్నం సమ్మయ్య, గ్రామపెద్దలు మాట్లాడుతూ .. 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎటువంటి మచ్చ లేకుండా ఎంతోమంది విద్యార్థులకు భావిపౌరులుగా తీర్చిదిద్దారని, దబ్బనూతుల, కొత్తూరు, బట్టిగూడెం, అంజుబాక పాఠశాలల్లో పనిచేసి గ్రామస్తుల మన్ననలు పొందారని తెలిపారు. అనంతరం అంజుపాక గ్రామపంచాయతీ నుంచి ఓపెన్ టాప్ కార్ నందు ఊరేగింపుగా మేళతాళాలతో పాఠశాల వరకు ఊరేగించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్.ఎం ఏ.వీ.రామారావు, పర్ణశాల ఇంచార్జ్ హెచ్ఎం ఏ.జే.ప్రభాకర్, గ్రామస్తులు కే.చిలకమ్మ, చిన్నయ్య, ఉబ్బా వేణు, శివ, బాలకృష్ణ, నాగమణి, సెక్రటరి శ్రీను, యూనియన్ నాయకులు, శ్రీనివాస్, సురేష్, రత్నాకర్, గాంధీ పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థి చదువుకు రూ.22వేలు ఆర్థిక సహాయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



అశ్వాపురం మండలం చింతిర్యాల గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని సెట్టి సింధు కి బాగా చదువుకోవాలన్న ఆకాంక్ష తపన ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువు కష్టంగా మారింది. తల్లిదండ్రులు రోజు కూలి పనులకు వెళుతూ జీవనం సాగిస్తూ, ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో విద్యార్థి యొక్క చదువు కష్టంగా మారడంతో పేద విద్యార్థి చదువు కోసం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించగా ట్రస్టు సభ్యులు దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా నిరుపేద విద్యార్థిని బిఎస్సి నర్సింగ్ చదువు కోసం రూ.22వేలను అందజేశారు.ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేద విద్యార్థినికి నేనున్నానంటూ ముందుకు వచ్చి విద్యార్థిని చదువు కోసం ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. ఈ పేద విద్యార్థి చదువు కోసం రూ.4వేల ఆర్థిక సహాయం అందించిన భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ మధు ప్రసాద్‌కు ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, సాయికుమార్, కోమటిరెడ్డి. చైతన్య , జయరాం, జే.నాగరాజు, బూరం నవీన్, ఎడ్విన్ కిషోర్, మహమ్మద్ సింధా, జాబిల్లి హాస్పిటల్ నిర్వాహకులు ఫణి, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి...

**- క్రాంతినగర్ లో ఘనంగా పోషణపక్షం కార్యక్రమం**

**- కాలినడకన వెళ్లి పాల్గొన్న సీడీపీఓ, సూపర్‌వైజర్లు**

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:**

పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సిడిపిఓ లక్ష్మీప్రసన్న అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ ప్రాజెక్టు, రేగళ్ల సెక్టార్ గంగమ్మకాలనీ క్రాంతినగర్ అంగన్‌వాడి కేంద్రం టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్వంచ ప్రాజెక్టు ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మీప్రసన్న, రేగళ్ల సెక్టార్ సూపర్ వైజర్ శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ... పోషణ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని పిల్లలు వయసుకు తగిన బరువు బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి తెలిపారు. పిల్లల్లో పోషణ లోపాన్ని అధిగమించడానికి బాలామృతం ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు ముర్రుపాలు పిల్లలకు తాగించాలన్నారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియచేసి మహిళలు, గర్భిణులు పోషక విలువతో కూడిన ఆకుకూరలు, చిరుధాన్యాలు,పండ్లు తీసుకోవాలన్నారు.గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చున్నారు. ఇంట్లో ఆరోగ్యకరమైన ఆహారం ప్రోత్సహించాలని స్థానికంగా ఇప్ప పువ్వు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వాటిని కూడ తమ ఆహారంలో భాగంగా తీసుకోవాలని వారికి సూచించారు.అనంతరం అంగన్వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సదుపాయాలు, పౌష్టికాహార సరుకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గర్భిణులకు



సామూహిక సీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేయించారు.

**- ఎంతో విన్నా ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్న...**

తాను ఇక్కడికి,రాకముందు రేగళ్ల పరిధిలోని క్రాంతి నగర్ అంగన్వాడి గురించి ఎంతో విన్నానని గతంలో ఈప్రాంతం ఎలా ఉండేది ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పడిన తర్వాత టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో ఎంతగా అభివృద్ధి చెందిందన్న విషయాన్ని తాను పేపర్లలో చదివానని, హైదరాబాద్లో కూడా ట్రెనింగ్ సమయంలో క్రాంతినగర్ ప్రస్తావన వచ్చిందన్న ఆమె నేడు ఇదే ప్రాంతానికి సిడిపిఓగా వచ్చి ఇక్కడ ప్రజల్లో వచ్చిన మార్పుని ప్రత్యక్షంగా చూస్తున్నానని ఎంతో శ్రమకోర్చి అంగన్వాడి టీచర్ జ్యోతి వీరితో మమేకమైన తీరుని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్స్ టీచర్స్, ఆయాలు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు తిలిలీఖీది కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ బీ.రోహిత్ రాజ్‌కు ఘన సన్మానం

**- అంబేద్కర్ జయంతి వేడుకల కన్వీనర్ మారపాక రమేష్ కుమార్**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుటకు పూర్తి సహాయ సహకారాలు అందించిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్‌రాజుని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో శాలువ కప్పి గౌతమ బుద్ధుడి చిత్రపటాన్ని బహూకరించి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జే.బి.శౌరి, అంబేద్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మారపాక రమేష్,దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ... కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వేడుకలని నిర్వహించారని,పోలీస్ డిపార్ట్మెంట్ వారు ఈ సంధర్భంగా ఎంతో సహకరిస్తూ శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగనీయకుండా ట్రాఫిక్



ని డైవర్ట్ చేస్తూ వేలాదిగా వచ్చినటువంటి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగనీయకుండా అన్ని రకాల సహాయ సహకారాలు అందించారని,మూడు రోజుల ముందు నుండే పోలీసు వారు కమిటీ వారిని సమన్వయం చేస్తూ అంబేద్కర్ గారి ఉత్సవాన్ని ఘనంగా జరపడానికి ఎంతో సహకరించారని ఈ సందర్భంగా వక్తలు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జెబీ శౌరి,కూసపాటి శ్రీనివాస్ మాదిగ,మధుసూదన్ చిన్ని,మంద హనుమంతు,హై కోర్టు న్యాయవాది యెర్రా కామేష్,సుబ్బారావు నాగేందర్ బుస్సి,చదలవాడ సూరి,మందా సాంబయ్య,గద్దం రాజశేఖర్,అజ్మీర సురేష్ నాయక్,దాసరి సారథి,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి భావితరాల భారత పౌరులు

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**చుంచుపల్లి, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:**

నేటి బాలలే రేపటి భావితరాల భారత పౌరులని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని బాబు క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల యాన్యువల్ డే వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశలో మంచిగా క్రమశిక్షణతో నేర్చుకోవాలని, ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కావొద్దని చెప్పారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, స్కూల్ హెచ్ఎం నీరజ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గ రాశి వెంకన్న, చంద్రగిరి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గుండు శ్రీను, యూసఫ్, చుంచుపల్లి మండల కౌన్సిల్ సభ్యుడు ఎండీ బాబ్జి, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




## మునగ సాగును పరిశీలించిన సెర్ప్ డైరెక్టర్



**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:**

లక్ష్మీదేవిపల్లి మండలంలోని మైలారం గ్రామపంచాయతీలో రైతు జలీల్ పాషా పొలంలో వేసిన మునగ తోటను సందర్శించారు. రైతు తోటి మాట్లాడి దాని మీద ఉన్న లాభనష్టాలను కనుక్కొని తగు సూచనలు ఇవ్వడం జరిగినది. వారి వెంట ఎంపీడీవో అంకుబాబు, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఎం వెంకయ్య, ఈసీ సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ సుమన్ పాల్గొనడం జరిగింది.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## నయీమ్ ఖురేషి కి గౌరవ డాక్టరేట్ పురస్కారం

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకుడు నయీమ్ ఖురేషి గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కారాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు స్వయంగా అందజేశారు. ఈ గౌరవాన్ని ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ యూనివర్సిటీ వర్తించగా, నయీమ్ ఖురేషి గత 15 ఏళ్లుగా కుల మతాలకు అతీతంగా చేస్తున్న అనేక సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ ను ప్రకటించింది. పరిశ్రమల రంగంలో సత్తా చాటుతో తన తండ్రి స్వర్గీయ రహీం ఖురేషి అడుగుజాడల్లో నడుస్తూ సేవా కార్యక్రమాల్లో నిమగ్నమైన నయీమ్ ఖురేషి అనేక పేద ప్రజలకు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, అబ్దుల్ రబ్, జమాత్ ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు ఉమర్ యజ్దని, కొత్తగూడెం జమాత్ ఇస్లామి హింద్ అధ్యక్షులు జహంగీర్, ఉర్దూఘర్ కార్యదర్శి ఎండి షరీఫ్, అంజుమన్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, కాంగ్రెస్ జిల్లా మైనారిటీ కార్యదర్శి ఎండి ఖమర్, ఎండి మోహిన్, ఆటో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బాబు జాని ఖాన్, ఎండి జమాల్, ఎండి హమీద్, యాకుబ్ ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందడి మరియు ఘనతతో సాగింది. నయీమ్ ఖురేషి కి పలువురు అభినందనలు తెలిపారు.

## జీఎంను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

**రుద్రంపూర్, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:**



టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య జిఎం శాలెంరాజును కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.వీకే ఓసీని ప్రైవేటు కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా గతంలో జీకే ఓసిని సింగరేణి ఉద్యోగులతో సింగరేణి మిషనరీతో నడిపిన విధంగానే వీకే ఓసీని కూడా సింగరేణి ఉద్యోగులతో నడిపించగలరని టీబీజీకేఎస్ నాయకులు వినతి పత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జీకే ఓసీలో పని చేసిన అన్ని డిజిగ్నేషన్ల వారందరినీ మీరు మాట ఇచ్చిన ప్రకారం వీకే ఓసి అవసర నిమిత్తం వికె ఓసి కి తీసుకురావాలని కోరటం జరిగింది. చాలా సంవత్సరాల నుండి సర్ఫేస్ జనరల్ మజ్దూర్ వెకెన్సీస్ ఫిలప్ చేయడం లేదని డిప్యూటేషన్ మీదనే వాడుకోవడం జరుగుతుందని వారందరికీ సర్ఫేస్ వెకెన్సీస్ ఎన్ని ఉన్నాయో నిర్ధారించి సీనియారిటీ ప్రకారం ఫిలప్ చేయగలరని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ మెంబర్స్ కాగితపు విజయ్ కుమార్, మాదాసు ఈశ్వర్, బ్రాంచ్ సెక్రటరీ లు అశోక్, లక్ష్మీనారాయణ రమేష్, వీరయ్య, రామ్మూర్తి, బాబురావు, సర్వర్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు పూనుకోవడం అభినందనీయం

- అన్ని నిత్యావసరాలు రేషన్ షాపుల ద్వారా అందించాలి
- రేషన్ షాపుల నిర్వహణను అధికారులు నిత్యం పర్యవేక్షించాలి
- పేదింట్లో సన్నబియ్యంతో భోజనం చేసిన ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ, ఏప్రిల్ 19 – ప్రభాతవార్త:





సన్న బియ్యం పథకం అమలు ప్రభుత్వానికి సాహసమేనీ, పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు పూనుకోవడం అభినందనీయంనీ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని బాపూజీ నగర్ లో సన్నబియ్యం లబ్దిదారుని ఇంట్లో అధికారులు, నాయకులతో కలిసి సహపంక్తి భోజనం ఎమ్మెల్యే కూనంనేని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం అభినందనీయంనీ అన్నారు. రేషన్ షాపుల నిర్వహనను అధికారులు నిత్యం పర్యవేక్షించాలినీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ సుజాత సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్ కుమార్, వైయస్ గిరి, బట్టు మురళి, విజయ్, రాంబాబు, హెచ్ మధు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత కిసాన్ సభ జాతీయ సమితి సభ్యులుగా ముత్యాల విశ్వనాథం...

- ఘనంగా సత్కరించిన సిపిఐ టిడిపి కాంగ్రెస్ నాయకులు

పాల్వంచ, ఏప్రిల్ 19 – ప్రభాతవార్త:



అఖిల భారత కిసాన్ సబ (ఏఐకేఎస్) 30వ జాతీయ మహాసభలు ఏప్రిల్ 15 నుండి 17 వరకు తమిళనాడు రాష్ట్ర నాగపట్నంలో జరిగినవి. ఈ మహాసభలో జాతీయ సమితి సభ్యులు గా రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వంచకు చెందిన ముత్యాల విశ్వనాథం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో ముత్యాల విశ్వనాథం జాతీయ సమితి సభ్యులుగా ఎన్నిక పట్ల సీపీఐ, టీడీపీ, కాంగ్రెస్, రైతు సంఘాలు నాయకులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు కనగాల అనంత రాములు, కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, చెన్నయ్య, చెరుకూరి శేఖర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు నరహరి నాగేశ్వరరావు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, వైఎస్ గిరి, శెట్టి చేరాలు, బీవీ సత్యనారాయణ జకరయ్య సురేష్ కృష్ణ చెన్నయ్య, సత్యనారాయణ, భీమా నాయక్, బిల్లా రంగయ్య, గేదగాని సత్యనారాయణ, జోగయ్య చారి రవి అల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తినేని నాగేశ్వరరావు మృతి బాధాకరం...

-ముత్తినేని నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కూనంనేని.



పాల్వంచ టౌన్, ఏప్రిల్ 19 – ప్రభాతవార్త:

కేటీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగ, విబీ9 న్యూస్ చానల్ ఎండీ ముత్తినేని శ్రీను తండ్రి ముత్తినేని నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతి వార్త తెలుసుకున్న కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం స్థానిక దమ్మపేట సెంటర్లోని ముత్తినేని శ్రీను నివాసానికి చేరుకొని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కూనంనేని వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, వైఎస్ గిరి తదితరులు నివాళి అర్పించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు... జై భీం.. జై సంవిధాన్

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 19 – ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి ఆద్వర్యంలో శనివారం జైబాపు, జై భీం, జై సంవిధానం రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ బీజేపీ పాలకులు దేశంలో భారత రాజ్యాంగం స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయుటకు చేయని ప్రయత్నం చేస్తున్నారని, సూర్య చంద్రులు ఉన్నంతకాలం భారతదేశంలో గాంధీజీ ఐడియాలజీని, అంబేద్కర్ రచించబడిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నంతకాలం ఎవరూ మార్చలేరని చెప్పారు. ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలతో రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో జై బాపు, జై భీం, జై సంవిధానం, మండల ఇంచార్జ్ దళ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి జగన్, ఏనుగుల అర్జున్ రావు, ఎల్లావుల పాపారావు, పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా, బలరాం నాయక్, బండ వెంకటేశ్వర్లు, ముద్దంగుల శేఖర్, గోలి శ్రీను, ఈశ్వర్, తరాల కుమార్, బుర్ర రామారావు, చంద్రారెడ్డి, ఏనుగుల వెంగళరావు, సతీష్ ఆర్.ఎం.పి, ప్రభాకర్ రెడ్డి, గౌరీ శంకర్, ఆకుతోట ఆంజనేయులు, బుర్ర వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# అభివృద్ధి నిర్మాణ పనుల్లో జాప్యం సహించను

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ, ఏప్రిల్ 19 – ప్రభాతవార్త:




అబివృద్ధి, నిర్మాణ పనుల్లో జాప్యాన్ని సహించనను, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేదే లేదని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. అభివృద్ధి పనులపై అధికారులతో ఆయన సమీక్షించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని, రోడ్లు, డ్రైనేజీ పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని అధికారులు, కాంట్రాక్టర్ల , ప్రజలు బాధ్యతగా భావించాలన్నారు. సాంకేతిక సమస్యలంటే త్వరితగతిన పరిష్కరించుకోవాలని మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తి చేయాలని చెప్పారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క తనయుడు సూర్య

చంద్రుగొండ ప్రభాతవార్త :



వివాహ వేడుకల్లో మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన ఆకారపు తిరుపతిరావు, లక్ష్మీ దంపతుల, చిన్న కుమార్తె పావని వెడ్స్ వంశీకృష్ణ వివాహ వేడుక శనివారం రాత్రి ఎర్రగుంట లోని వియంఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క తనయుడు సూర్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి, మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, సూర్య అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న మైక్రో ఫైనాన్స్...

## - విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ నాయకులు డిమాండ్



**బోనకల్, ప్రభాతవార్త :**

సామాన్య ప్రజలను మైక్రో ఫైనాన్స్ సంస్థ లు నడ్డి విరుస్తున్నయనీ ఆటువంటి మైక్రో ఫైనాన్స్ సంస్థలను మూసివేయాలని .. ఆ సంస్థల వల్ల అనేకమంది పేద మహిళలు అభాసపాలై ఆత్మహత్యలే శరణ్యంగా చనిపోవడం జరుగుతుందని కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ కె వి పి ఎస్ సి మండల కార్యదర్శి గార్లపాటి రమేష్ డిమాండ్ చేశారు మండల కేంద్రమైన బోనకల్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైక్రో ఫైనాన్స్ సంస్థలు పుట్టగొడుగుల పుట్టకొచ్చాయని వెంటనే వాటిపై కొరడా రులోపించి ప్రభుత్వం సుమోటోగా తీసుకొని ఆ సంస్థలను మూసివేయాలనివారు తెలిపారు అట్టి సంస్థ లను మూసి వేసే బాధ్యత అధికారులకు అప్పజెప్పాలని వారు తెలిపారు పల్లెలలో పెన్ను భూతముల పట్టిపీడిస్తున్న ఈ మైక్రోఫైనన్స్ సంస్థలు వైపు అమాయకులు ప్రజలు వెళ్లకుండా ద్వాక్రా గ్రామ సమైక్యల ద్వారా పల్లెల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మహిళలను చైతన్య పరచాలని వారు డిమాండ్ చేశారు అనేకమంది దళిత బిడ్డలు, నిరుపేద కుటుంబాలు రోడ్డున పడి ఏమి చేయలేని దిక్కుతోచని స్థితిలో అభాగ్యులవుతున్నారని దీన్ని వెంటనే ప్రభుత్వం స్పందించి అట్టి కుటుంబాలు ఆదుకోవాలి అన్నారు అంతే కాకుండా పేద మహిళలకు ఉచిత రుణాలు అందించాలని డ్వాక్రా గ్రూపుల ద్వారా అనేకమైన రుణాలు పూర్తిస్థాయిలో వడ్డీ లేకుండా నేరుగా బ్యాంకులు ద్వారా మంజూరు చేయాలన్నారు అదేవిధంగా ఎటువంటి బ్యాంకు షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రుణాలు మంజూరు చేసి తద్వారా పేద కుటుంబాల అభ్యున్నతికి పాటుపడాలని వారు కోరారు ఆర్థికంగా వెనకబడినటువంటి పేదలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశం లో కెవిపిఎస్ నాయకులు నోముల పుల్లయ్య, ఏసుపోగు బాబు, మంద సత్యానంద, బంక శీను, తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**మధిర ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**



మధిర పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్మిక శాఖ అధికారి కోర్ని చందర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కనకపుడి అనిల్ కుమార్ తోపాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారి చందర్ మాట్లాడుతూ, నిరుపేదలు ఆసంఘటితరంగానికి చెందిన కార్మికులు పట్టణానికి వివిధ పనులపై వచ్చి వెళ్లే ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# మధిరలో విజయవంతమైన వైద్య శిబిరం

**మధిర ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**



అమ్మ ఫౌండేషన్ గ్రేస్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్నిఅమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ మల్లు నందిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజల కు వైద్య సేవలను అందించేందుకు గ్రేస్ హాస్పిటల్స్ యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు ఆస్పత్రి యాజమాన్యం ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వెల్లడించారు. ప్రధానంగా గుండె షుగర్ చిన్న పిల్లల వైద్యుల ఆధ్వర్యంలో శిబిరానికి వచ్చిన సుమారు 250 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ హాస్పిటల్ నిర్వాహకులు, వైద్యులు సిబ్బంది, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక నాగరాణి సుధాకర్, మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంశెట్టి కిషోర్ రమణ గుప్తా, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కరివేద సుధాకర్, దారా బాలరాజు, అనిల్ నెహ్రూ, అద్దంకి రవి తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తోనే తల్లే బిడ్డకు ఆరోగ్యం

## - ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతాలు

**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 19 :**



పౌష్టికాహారము తీసుకోవడం వల్ల తల్లి ,బిడ్డ ఆరోగ్యం గా ఉంటారని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు తెలిపారు మండల పరిధిలోని నాగులవంచ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతల కార్యక్రమం శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కురపాటి అనంతరాజు మాట్లాడుతూ పోషకాలు కలిగినటువంటి ఆహారం తీసుకోవడం వల్ల కడుపులో పెరుగుతున్న బిడ్డ క్షేమంగా ఉంటారని ఆరోగ్యంగా పుడతారని ఆయన తెలిపారు అంతేకాకుండా ఎప్పటికప్పుడు గర్భిణీలు బరువు కొలతలు తీసుకొని తగిన విధంగా మందులు వాడాలన్నారు అనంతరం అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ. చావా కమల ప్రియ అడిషనల్ సిడిపిఓ శివమ్మ సూపర్వైజర్ లో పద్మావతి విజయలక్ష్మి ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

## - ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ

**మధిర ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం ఇటీవల చట్ట సవరణ చేసిన వక్ఫ్ సవరణచట్టాన్ని ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేస్తూ ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో ప్రధాన వీధుల మీదుగా సాగిన ఈ ర్యాలీ తాసిల్దార్ కార్యాలయం చేరుకుంది. అందుబాటులో ఉన్న కార్యాలయ అధికారి భాను ప్రసాద్ కు ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ముస్లింలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై వక్ఫ్ సవరణ చట్టం 2025 రద్దు చేయాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని, మతతత్వం నశించాలని, భారత రాజ్యాంగం వర్ధిల్లాలని, సర్వ మతాల ఐక్యత వర్ధిల్లాలని, వక్ఫ్ ఆస్తులు రక్షించాలని నినాదాలు చేశారు., ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మోలానా షేక్ ముజాహిద్ ఇషాఆతి, ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, కోశాధికారి షేక్ నాగుల్ మీరా, మధిర మండల కమిటీ అధ్యక్షులు షేక్ గాలిబ్ సాహెబ్, ఉపాధ్యక్షులు యండి జమీర్, షేక్ సైదులు, ఎర్రుపాలెం మండల కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ రఫీ, కోశాధికారి షేక్ నాగుల్ మీరా, బోనకల్ మండలం అధ్యక్షులు జనాబ్ షేక్ మహబూబ్ పాషా, షేక్ జానీ మియా మరియు కాంగ్రెస్ పార్టీ సూరం శెట్టి కిషోర్, రమణ గుప్తా గారు, సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు, సిపిఎం నాయకులు పాపినేని రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో ర్యాంకులు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**మధిర ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మామిళ్ళ పల్లి వర్ష 92 పర్సంటైల్, పీట్ల గోపి 81 పర్సం టైల్ సాధించినట్లు ప్రిన్సిపల్ తీ.జైదాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలలో చదివి అత్యున్నతమైన పర్సన్టైల్ సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ తమ విద్యార్థులు భవిష్యత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ తోపాటు అధ్యాపక బృందం విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. కాగా, పట్టణానికి చెందిన జర్నలిస్టు బాలస్వామి కుమారుడు పాగి శశాంక్ 8415 ర్యాంకును సాధించాడు.





# ఘనంగా శ్రీవారికి సర్వాంగాభిషేకాలు



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున స్వామివారికి సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉదయం ఏడుగంటల నుంచి భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. జమలాపురం గ్రామంతోపాటు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పలువురు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారిని పల్లకిలో మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ గిరిప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్ ఈ.కృష్ణప్రసాద్, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# ఈనెల 21న మధిరలో మెగా ఉద్యోగ మేళ

**-డిప్యూటీ సీఎం చొరవతో జాబ్ మేళాకు ఏర్పాట్లు**

**-80 కంపెనీల ద్వారా 5వేల మందికి ఉపాధి అవకాశాలు**



**మధిర ఏప్రిల్ 19 ప్రభాతవార్త :**

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మధిరలో ఈనెల 21న మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో తొలిసారి నిర్వహించనున్న ఈ జాబ్ మేళా ద్వారా మధిర ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ యువకులతో పాటు జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం జరగనుంది. సింగరేణి సంస్థ ప్రతినిధుల ద్వారా నిర్వహించనున్న ఈ మెగా జాబ్ మేళా లో సుమారు 80 కంపెనీల ప్రతినిధులు హాజరై అర్హులైన యువతీ యువకుల నుండి వారి అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కృషి చేయనున్నారు. పదవ తరగతి, నుండి ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటిఐ, డిప్లమా, బిటెక్, ఫార్మసీ, విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. జాబ్ మేళా ఏర్పాట్లకు సంబంధించి పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ కళ్యాణ మండపంలో నిర్వహణకు గాను ఏర్పాట్లను మండల అధికారులతో కలిసి సింగరేణి యంత్రాంగం చేపట్టింది. ఈ మేరకు మేళా నిర్వహించనున్న రోజు సోమవారం నాడు ఉదయం 9 గంటల నుండి అభ్యర్థుల నుండి ఆన్లైన్ ద్వారా ఆఫ్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ లో నమోదు చేసుకున్న వారికి టోకెన్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. 80 కంపెనీలు ప్రతి ఒక్క కంపెనీ ఒక హెచ్ఆర్ తో పాటు కంపెనీ ప్రతినిధి, స్థానిక యంత్రాంగం సభ్యులు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో కీలక భూమిక పోషించనున్నారు. అర్హతలను బట్టి ప్రతి అభ్యర్థికి రూ 20 వేల నుండి రూ 1.50 లక్షల వరకు వేతనాలను అందించే దిశగా కంపెనీలు తమ కంపెనీలలో ఉన్న ఖాళీల మేరకు నివేదికలను అందజేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ప్రధానంగా సాఫ్ట్వేర్ రంగానికి సంబంధించి కూడా పలు ముఖ్యమైన కంపెనీలు, ఫార్మసీ ఇతర ఉపాధి రంగాలకు చెందిన కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాలుపంచుకోనుండడం తో జిల్లాకు చెందిన సుమారు 5000 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఈ జాబ్ మేళా ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. మధిర నియోజకవర్గంలో ఉన్న విద్యావంతులైన యువతీ యువకులు అలాగే జిల్లా పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ ద్వారా బస్ సర్వీసులను ఏర్పాటు చేయడంతో పాటు నిర్వహణ ప్రాంతంలో వైద్య శిబిరాలతో పాటు అభ్యర్థులకు అల్పాహార వసతి ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 70 వరకు తక్షణమే అపాయింట్మెంట్ ఆర్డర్లను ఇచ్చే అవకాశం ఉండగా, కొన్ని కంపెనీలు వారి కంపెనీల నిబంధనల మేరకు పూర్తిస్థాయి పరిశీలన అనంతరం వారి వారి కంపెనీ కార్యాలయాలలో మరోమారు అభ్యర్థులతో భేటీ నిర్వహించి ఎంపిక చేసుకునే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క స్వీయ పర్యవేక్షణ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళా పట్ల నిరుద్యోగ యువతీ యువకులలో ఈ ప్రాంత తల్లిదండ్రుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థకు చెందిన వారితోపాటు ట్రైని ఐపీఎస్ అధికారి (ఎస్పెషీ) రిత్విక్ సాయి మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు ఎంపీడీవో వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ సీఐ డి.మధు, డిప్యూటీ సీఎం పిఏ రాజేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి కిషోర్, దారా బాలరాజు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి..

**-టెలికాన్ఫరెన్స్‌లో రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



**కొత్తగూడెం, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 202425 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ... రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు , జిల్లా నీటి పారుదల శాఖ ఈ ఈ అర్జున్ రావు , మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నళిని, పౌరసరఫరాల శాఖ అధికారులు త్రినాథ్ బాబు, రుక్మిణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమయ పాలన పాటించని పంతుళ్ళు

**-బడి సమయంలో తాళాలు తీయని వైనం**


**-మండలంలో కనబడని బడిబాట**

**-ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్న విద్యార్థులు**

**-పట్టించుకోని మండల విద్యాశాఖ**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**




మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు కొందరు సమయపాలన పాటించకుండా కొందరు ఉంటే. ఇంకొందరు అయితే ఇంకో అడుగు ముందుకేసి ఏకంగా బడి సమయంలో కనీసం బడి కి వేసిన తాళం సైతం తీయకుండా ప్రధాన సెంటర్లోనూ రోడ్ల వెంట దర్శనం ఇస్తున్న ఉపాధ్యాయుల పనితీరుపై విసుగు వేసారి చెందిన కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభాతవార్తకు సమాచారం ఇవ్వడంతో శనివారం కొన్ని పాఠశాలలపై ప్రభాతవార్త నిగా పెట్టగా కొందరు ఉపాధ్యాయులు అడ్డంగా దొరికిపోయినారు వివరాల్లోనికి వెళితే చంద్రుగొండ మండలం బెండలపాడు పాఠశాలలో ఉపాధ్యాయులు ఆడింది ఆట పాడింది పాడినట్లుగా 8 మంది ఉపాధ్యాయులు ఉండగా నలుగురు మాత్రమే బడికి రాగా మిగిలిన నలుగురు ఆలస్యంగా కార్లలో పాఠశాలకు వచ్చి ప్రభాతవార్తకు దొరికిపోయినారు ఈ పాఠశాలలో గతంలో కూడా పలు పత్రికలలో ఉపాధ్యాయులపై సమయపాలన మరియు సెల్ ఫోన్లు వ్యాపార లావాదేవులపై వార్తల్లోకెక్కిన ఘటనలు ఉన్న పంతుల్లో పనితీరుపై ఎలాంటి మార్పు రాకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు లక్షల్లో జీతాలు తీసుకుంటూ పాఠశాల సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై మండల విద్యాశాఖ సరైన చర్యలు తీసుకోకపోవడంతో పాఠశాలలో ఇష్టం వచ్చినట్లుగా ఉపాధ్యాయులు పాఠశాలలకు వస్తున్నారంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై మండిపడ్డారు .... ఇక ఈ కథ ఇలా ఉంటే బాలికుంట గ్రామంలో ఉన్న ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయుడు పనితీరు ఇంకా దారుణంగా ఉంది ఆ పాఠశాలలో ఉన్న ఇద్దరు ఉపాధ్యాయులు గాను ఒకరు డిప్యూటేషన్ పై వేరే పాఠశాలకు వెళ్ళగా ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు బడి సమయంలో కూడా పాఠశాలకు రాకుండా ఆఖరికి బడికి వేసిన తాళం సైతం తీయకుండా ఉండడంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు అక్కడే ఉన్న పాఠశాల మొండి గోడలపై బ్యాగులు ఉంచి రోడ్లపై ఆటలాడుకుంటూ దర్శనమిస్తున్నారు మండలానికి కూత వేటు దూరంలో ఇంత జరుగుతున్న మండల విద్యాశాఖ అధికారికి తెలియకపోవడం గమనహర్హం ఇతగాడి అసమర్థత వలన ప్రభుత్వం చేపడుతున్న బడిబాట కార్యక్రమం కొన్ని పాఠశాలలో మినహా మిగిలిన పాఠశాలలో బడిబాట కార్యక్రమం మండలములో కనిపించకపోవడంతో గ్రామాల్లో ఉన్న విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం చేపడుతున్న అడ్మిషన్ల వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం మరో రెండు రోజులు మాత్రమే పాఠశాలలు పని చేయనున్నాయి కావున ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు మండల విద్యాశాఖలో నిర్లక్ష్యంగా వహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుచున్నారు.

# పెండ్లి రోజు సందర్భంగా అన్నదానం

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని ఆటో యూనియన్ (జేఏసీ) అధ్యక్షుడు మర్మం శంకర్, స్వరూప దంపతులు వివాహ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షుడు కాక సురేష్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది యాచకులకు, వృద్ధులకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. భోజనం స్వీకరించిన వృద్ధులు కాక సురేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ మర్మం శంకర్, స్వరూప దంపతులు కలకాలం సుఖశాంతులతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మర్మం శంకర్‌కు పలువురు పట్టణ ప్రముఖులు పెండ్లి రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన బ్రిలియంట్ విద్యార్థి

**సారపాక, ప్రభాతవార్త :**



శనివారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో బి.సంయుక్త ఆల్ ఇండియాలో 7940వ ర్యాంక్‌తో సారపాక స్థాయిని జాతీయ స్థాయిలో నిలిపి కార్పొరేట్ కాలేజ్ లకు ధీటుగా సారపాకలో ఎవరూ సాధించని ర్యాంక్ ను సాధించి అడ్వాన్స్ లో అర్హత సాధించి అందరిని అబ్బుర పరిచింది. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ నంది అవార్డు గ్రహీత డా.బిఎన్ఆర్ బి.సంయుక్తకి స్వీట్స్ తినిపించి అభినందించారు. అనంతరం డా:బిఎన్ఆర్ మాట్లాడుతూ ... ఏజెన్సీ ప్రాంతం అయిన సారపాక భద్రాచలం వంటి ప్రాంతాల నుండి ఎంసెట్, నీట్, మెయిన్స్ లలో ర్యాంక్ లు సాధించడమే లక్ష్యంగా బ్రిలియంట్ విద్యాసంస్థ ముందుంటుందని రాబోయే రోజుల్లో కూడా ఇలానే జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా ర్యాంక్ లు సాధించి విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకం అవుతాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డా:బి ఎన్ ఆర్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మరో పేరు.. కానిస్టేబుల్ జంపన్న

**-దిక్కులేని యాచకుడికి స్వయంగా స్నానం చేయించిన వైనం**

**-వెల్లువెత్తిన ప్రశంసల పర్వం**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**







రోడ్డుపై పడిన 80 యేండ్లు మించి నడవలేని స్థితిలో ఉన్న వృద్దుడు ..! మల విసర్జన చేసుకుని అందులోనే బొర్లాడుతున్న ఘటన ...! దగ్గరికి రావాలంటే విపరీతమైన దుర్వాసన ..! రోడ్డు పక్కన వెళ్తున్న పాదచారులు చూడలేని స్థితిలో బట్టలు లేకుండా నగ్నంగా ఉన్న వైనం ..! ఈ ఘటన అటుగా వెళ్తున్న పోలీసు కానిస్టేబుల్ హృదయాన్ని బాధించింది ...! వెంటనే వృద్ధుడికి సహాయక చర్యలు చేపట్టి పట్టణ వాసులందరితో భళా అనిపించుకున్నాడు ..! వివరాలలోకి వెళితే ...

భద్రాచలం పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న జంపన్న తన విధి నిర్వహణలో భాగంగా ఐటిడిఏ రోడ్డులో రౌండ్స్ పై వెళ్తుండగా రూపా స్కూల్ సమీపంలో ఒక వృద్ధుడు ఒంటిపై బట్టలు లేకుండా నడవలేని స్థితిలో ఉండి అక్కడే మల విసర్జన చేసుకుని అందులోనే బొర్లాడుతూ, పాకుతూ కనిపించాడు. ఇది చూసి చెమర్చిన కానిస్టేబుల్ జంపన్న వెంటనే పక్కన షాపులోని ఒక సబ్బు కొనుక్కొని వచ్చి పక్కనే ఉన్న పంపు వద్ద నుంచి బక్కెట్లు నీళ్ళు తెచ్చుకుని తన చేతులతో స్నానం చేయించాడు. ఆ వృద్దుని వివరాలను ఆరా తీసి తన చెందిన బంధువులు భద్రాచలంలోనే ఉంటారని తెలుసుకున్నాడు. ఒక ఆటోలో వృద్ధుడిని తీసుకుని వెళ్ళి బంధువులకు అప్పగించారు. చివరిలో ఆ వృద్దుడు " నా యేండ్ల జీవితంలో నీలాంటి పోలీసును చూడలేదు బిడ్డా.." అంటూ కితాబు నిచ్చారు. కాగా ఈ విషయాన్ని గుర్తు తెలియని ఒక వ్యక్తి తన చరవాణిలో బంధించి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయగా ... పట్టణ వాసులందరూ భళా కానిస్టేబుల్ జంపన్న అంటూ ప్రశంసల వర్షం కురిపించారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్

# మూడు నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు బజార్ నిర్మాణానికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు సదుపాయ పనులకు శంకుస్థాపన**



**రఘునాథపాలెం ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

రఘునాథ పాలెం మండలంలో కూరగాయలు పండించుకునే రైతులకు లాభం చేకూర్చేలా మూడు నెలల్లో రైతు బజార్ నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సింజెంటా కంపెనీ కార్పోరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) క్రింద నిర్మిస్తున్న రైతు బజార్ పనులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనపు సదుపాయాల కల్పన పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,.. రైతుల ప్రోత్సాహంతో సింజెంటా కంపెనీ అంతర్జాతీయ కంపెనీగా ఎదిగిందని, కార్పోరేట్ సామాజిక బాధ్యత క్రింద రైతులకు అవసరమైన పనులు చేసేందుకు ముందుకు వచ్చారని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలంలో పేద, గిరిజన రైతులు కూరగాయలు పండించుకుని అమ్ముకుంటున్నారని, వారికోసం చిన్న రైతు బజార్ ఏర్పాటు చేస్తే రైతులకు, వినియోగదారులకు లాభం జరుగుతుందని అన్నారు. 3 నెలల్లో రైతు బజార్ నిర్మాణ పనులు పూర్తి చేస్తారని వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని మంత్రి తెలిపారు. మండలంలో వేరే ప్రాంతాలలో పండించే రైతులు కూడా అవసరమైతే కూరగాయలు చెడిపోకుండా, ఖమ్మంకు తరలించేలా అదనపు వసతులు కల్పిస్తామని అన్నారు. ఖమ్మం నుండి తాజా కూరగాయలు మంచుకొండ రైతుబజార్ కు వచ్చి కొనుక్కునేలా పేరు తెచ్చుకోవాలని తెలిపారు. మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు మంచుకొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన అదనపు సదుపాయ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఒ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కాంగ్రెస్ మండల నాయకులు అధికారులు, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, నల్లమల వెంకటేశ్వర్లు, మండల నాయకులు దీప్లా నాయక్, తమ్మిని వెంకటేశ్వర్లు, రామ్మూర్తి నాయక్, దేవ్ సింగ్, పూర్వ తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈ మెయిన్ ఫలితాలలో న్యూ విజన్ ప్రభంజనం

**న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్**

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

జేఈఈ మెయిన్ ఫలితాలలోన్యూ విజన్ ప్రభంజనం సృష్టించాలని, ఈ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు 5, 74, 147, 231, 472, 523,623, 950 ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో ర్యాంకులు సాధించారని న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్ తెలిపారు. శనివారం దేశ వ్యాప్తంగా విడుదలయిన జేఈఈ మెయిన్ ప్రధాన పరీక్ష 2025 ఫలితాల్లో మరోసారి జయకేతనం ఎగురవేస్తూ ఓపెన్ కేటగిరిలో తమ కళాశాల నుండి అజ్మీర రోషిక్ మనిదీప్ – 1765, పేరాల ప్రణవ్ 1784, వ ర్యాంకులు సాధించి, ఫలితాలలో కలికితురాయిగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాను అత్యుత్తమ స్థానానికి తీసుకు వెళ్లింది న్యూ విజన్ విద్యార్థులు సాధించిన ఘన విజయం అన్నారు. 99 పైగా పర్సంటైల్ 21 మంది విద్యార్థులు సాధించారని, అదేవిధంగా ఫిజిక్స్ సబ్జెక్టులో 100కు 100 పర్సంటైల్ సాధించారని, జేఈఈ ప్రధాన పరీక్ష ఫలితాలలో వివిధ కేటగిరిలలో అజ్మీర రోషిక్ మనిదీప్5, బి.వేణు74, ఎ.శ్యామ్147, బి.పీయుషవర్ధన్రోడ్ 231, బి. చరణ్ 472, స్వర్ణ మనస్విక్ 523, ఆర్.కౌశిక్ 623, సి హెచ్. సాయిక్రిష్ణ950, జి. చరణ్ తేజ్ నాయక్1099, జి.కార్తిక్ సాయి 1209, ఆర్. షన్ముక ప్రియ 1210, పి.సాంవో 1232, పి.యషస్విని 1423, సిహెచ్. శ్రీహాస్1562, పి. రోహిత్1698, కె.మధుర హాసిని 1765, బి.వంశీ2157, బి.యశ్వంత్2206, టి.మోహన్ రెడ్డి2207, బి. శివనాగచైతన్య 2281, వి. ఆషిక్2489, బి.శ్రీ ధనేజ2489, యం. చరన్ వెంకట్2518, బి.సిద్దార్డ్ 2660, వి.బ్రుహత్ సేన2737, బి.వివేక్3038, ఆర్.గుణదీప్ 3232, పి.చేతన్ చంద్ర 3455, టి.బ్రాహ్మణి 3571, సి హెచ్.శ్రీరామ్3685, పి.ఠాగోర్3694, ఎ.సేవానాథ్3909, యం.విస్తక్ 4724, యన్. చరితా బాలనందన్ 4905, వంటి మరెన్నో ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. వివిధ కేటగిరిల లో వేయి లోపు 10 ర్యాంకులు, ఐదు వేల లోపు 37 ర్యాంకులు సాధించారని. ఐఐటి, నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షలలో న్యూ విజన్ కళాశాల విద్యార్థులు ప్రతి ఏట నూతన ఒరవడిక శ్రీకారం చుడుతూ అత్యున్నత ర్యాంకులు సాధిస్తుందని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్, డైరెక్టర్ సి.హెచ్. గోపిచంద్, అకడమిక్ డైరెక్టర్ సి. హెచ్. కార్తీక్ అభినంధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు అధ్యాపకబృందం పాల్గొని అభినందించారు.



## జేఈఈ మెయిన్‌లో రెజొనెన్స్ విద్యార్థికి ఆల్ ఇండియా 57 వ ర్యాంక్

**రెజొనెన్స్ డైరెక్టర్లు నాగేంద్రకుమార్, శ్రీధర్రావు వెల్లడి**

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో 57వ ర్యాంకును సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్రకుమార్, కె. శ్రీధర్రావు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, భోదనానుభవం కలిగిన మేనేజ్మెంట్ ఈ విజయానికి కారణమని వెల్లడించారు. ఇంటర్ తో పాటు జేఈఈ మెయిన్స్, ఐఐటి, ఎఫ్ సెట్, నీట్, బిట్ సెట్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు తిరుగులేని విజయాలను సొంతం చేసుకుంటూ వస్తున్నారని పేర్కొన్నారు. పరీక్ష ఏదైనా విజయం తమ కళాశాల దేనిని స్పష్టం చేశారు. వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా ర్యాంకు ఐ.కార్తికేయ 57, పి. సాయికిరణ్ 1060, పి. వంశీ 1120, ఎం. క్రిష్ణ చైతన్య 1381, బి. హర్షవర్ధన్ 1386, మణి కుమార్ 2037, భార్గవ్ రామ్ 3012, జి. దివ్యతేజ 5237, బి. వెంకట క్రిష్ణ ప్రసాద్ 7595, అభినాయక్ 8836, కె. ధాన్యదీప్ 9474, డి. అనిల్ 9799, బి.దివ్యశ్రీ 9844, డి. విశాల్ 9988, బి. సాయి చైతన్య 12480, పి. తరుణ్ రెడ్డి 13089 వంటి అత్యుత్తమ ర్యాంకులతో పాటు సుమారు 122 మందికి పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించారని పేర్కొన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య అగ్రగామి




**మల్లంపాటి శ్రీధర్ శ్రీవిద్య వెల్లడి**

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య అగ్రగామిగా నిలిచిందని శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. బీటెక్ పరీక్షా ఫలితాలలో ఓపెన్ కేటగిరిలో ఆల్ఇండియా 666 (99.97 ) 27, 41, 45, 100, 133, 258, 513, 579, 714, 816, 833, 841, 920, 100లోపు, 1000లోపు ఆల్ ఇండియా ర్యాంకులను వివిధ కేటగిరిలలో సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచి విజయకేతనం ఎగరవేశారని తెలిపారు. వీటితో పాటుగా ఆలిండియా స్థాయిలో 99 పర్సంటైల్ పైన 19 మంది విద్యార్థులతో పాటు ఆలిండియా స్థాయిలో 100 లోపు 4 ర్యాంకులుతో తిరుగులేని ఫలితాలను సాధించార ని, 500 లోపు 6 ర్యాంకులు, 1000 లోపు 13 ర్యాంకులు, 2000 వేల లోపు 22ర్యాంకులు, 5000 వేల లోపు 100 ర్యాంకులు శ్రీ చైతన్య సొంతం చేస్తుందని వెల్లడించారు. అదేవిధంగా జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షకు అర్హత సాధించిన విద్యార్థులు 510 మంది ఉన్నారని పేర్కొన్నారు. శనివారం వెలిగించిన మెయిన్స్ ఫలితాలలోఅశ్విత్ రామ్ 275 ర్యాంక్, ఎల్ ప్రసాద్ 415, ఎ.శృతి 45వ ర్యాంకు ను, వి. కుశాల్ 1005, ర్యాంకులు సాధించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ బి. సాయిగీతిక, డి.జి.యమ్ సి.హెచ్. చేతన్ మాథుర్, ఎగ్జిక్యూటివ్ డీన్ ఎన్.ఆర్.యస్.డి వర్మ, డీన్ జె.కృష్ణ, ఎ.జి.యం.లు సి.హెచ్. బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలక్రిష్ణ, ప్రిన్సిపాల్స్ అధ్యాపక బృందం అభినందనలు తెలియజేసారు.

## రాజీవ్ యువ వికాసం వార్డు ఆఫీసర్లు సర్వే

**ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 19 ప్రభాత వార్త**

మున్సిపల్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం సర్వే నిర్వహించడానికి కొత్తగా నియమించబడిన వార్డ్ ఆఫీసర్లతో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మీటింగ్ ఏర్పాటు చేసి సర్వే ఎలా నిర్వహించాలని సూచనలు ఇవ్వడం జరిగినది. దరఖాస్తుదారు పత్రాలను పరిశీలించడానికి వార్డ్ ఆఫీసర్లు కి ఒక వారం సమయం ఇవ్వడం జరిగింది ఈ వారంలో ఈ ప్రక్రియను పారదర్శకంగా ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని అర్హత కలిగిన లబ్దిదారులు కచ్చితంగా గుర్తించడం ద్వారా వారి ఆర్థిక మరియు అభివృద్ధికి ఈ పథకం సహాయపడుతుందని దీని ద్వారా అన్ని వర్గాల (బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలు మరియునిరుద్యోగ /నిజాంలీ) యువతకు సాధికారత కల్పించడం రాజీవ్ వికాస పథకం లక్ష్యం అని వార్డ్ ఆఫీసర్లకు అసిస్టెంట్ కమిషనర్ తెలియజేశారు.

# మణుగూరు ఓసి విస్తరణను అడ్డుకుంటాం

- ప్రజల ప్రాణాలను కాపాడుకుంటాం
- సింగరేణి యాజమాన్యం మొండి వైఖరిపై పోరాడుతాం
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య చారి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓపెన్ కాస్ట్ లో జరుగుతున్న బ్లాస్టింగ్ ల వలన మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో రాజపేట, విట్టల్ రావు నగర్, పీకే 1 ఇంక్లైన్ ఏరియా. బాపనకుంట గ్రామాల ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మణుగూరు ఓసి విస్తరణను అడ్డుకుంటామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య చారి అన్నారు. ఆయన శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే ప్రతిరోజు సింగరేణి బ్లాస్టింగ్ తో ఇల్లులు దెబ్బతిన్నాయని గోడలు బీటల వారి , క్రాకులు వచ్చాయని దుమ్ము ధూళి ఇండ్ల మీద పడడం, చెట్ల మీద పడడంతో మంచినీరు కూడా కాలుష్యం పోయిందన్నారు. ప్రతిరోజు గ్రామాలలో ఏదో ఒక సమస్యతో ప్రజల రోగాల బారిన పడి ఆసుపత్రిలో పాలవుతున్నారని అన్నారు , ఈ ఏరియాలో సింగరేణి కోసం భూములు ఇచ్చే రైతుల ఇల్లు కూడా ఉన్నాయని ,కేవలం 50 మీటర్ల దూరం నుండే మా గ్రామ పక్క నుంచి సింగరేణి ఎఫెక్ట్ జరుగుతుందని, ఇంత దగ్గరగా బ్లాస్టింగ్ జరిగితే ఆ గ్రామాల ప్రజలు ఎలా



జీవించాలని అన్నారు. ఒక కిలోమీటర్, రెండు కిలోమీటర్ల దూరం నుంచే బ్లాస్టింగ్ జరిగితే ఇండ్లు ఊగిపోతున్నాయని, అలాంటిది 50 మీటర్ల దూరంలో బ్లాస్టింగ్ జరిగితే ఆ గ్రామాల ప్రజలు ఎలా జీవించ గలరని అన్నారు. జిల్లా అధికారులు దృష్టి సారించి పరిహారం ఇచ్చి ఆ గ్రామాల ప్రజలను రక్షిత ప్రాంతాలకు తరలించి, అన్ని రకాలుగా ఆదుకోవాలని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఎఫెక్ట్ గ్రామాల ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించడంలో వారికి అన్ని రకాలుగా న్యాయం జరిగేందుకు అన్నింటా ముందుండి పోరాడుతామన్నారు. ప్రజలకు న్యాయం జరగాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఆ నాలుగు గ్రామాల ప్రజలకు మద్దతుగా నిలవాలని కోరారు .ఈ విలేకరుల సమావేశంలో మున్నా లక్ష్మీకుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, జంగం మోహన్ రావు, కామిశెట్టి రామారావు, జివిలు పాల్గొన్నారు.




# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 19:**




మండలం పరిధిలోని ఇ బయ్యారం అడ్డా రోడ్ లోగల ఎక్సలెంట్ భాషా హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించాయి. వేడుకలలో భాగంగా ఎక్సలెంట్ విద్యా సంస్థల ఛైర్మన్ యూసఫ్ షరీఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులకు ప్రాథమిక విద్య ఎంతో ముఖ్యమైనదని అన్నారు.విద్యార్థులు ప్రాథమిక విద్య నుంచే చదివే ప్రతి అంశం పట్ల పూర్తి అవగాహనతో పరిశీలన చేసి,అర్థం చేసుకుంటూ చదవాలని అన్నారు. ప్రతి విద్యార్థి కష్ట పడుతూ కాకుండా ఇష్టపడి చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం వార్షిక పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. వేడుకలలో విద్యార్థినుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థిని,విద్యార్థుల నృత్య ప్రదర్శనలతో పాఠశాల వాతావరణం కోలాహలంగా మారింది.ఎక్సలెంట్ విద్య సంస్థల కరెస్పాండెంట్ ఖాదర్,డైరెక్టర్లు యాకూబ్ షరీఫ్,నర్సా రెడ్డి,బండారు నరేంద్ర , ప్రిన్సిపాల్ సురేష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:**




పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం రామాలయంలో శ్రీసీతారాములవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాఘవ రెడ్డి,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు,యువజన నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పగిడేరులో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:**

మండలంలోని పగిడేరు పంచాయతీలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పర్యటించారు. ఈసందర్భంగా సుమారు 4000 ఎకరాల ఆయకట్టు సామర్థం గల అత్యంత పురాతన ఊర చెరువు వర్షాకాలంలో చెరువు నుండి వరద నీరు అలుగు గుండ శాంతినగర్, మాలపల్లి గ్రామాల్లో సుమారు 50 ఇండ్లు మరియు 200 ఎకరాల పంట నష్టం జరుగుతుందని, అట్టి సమస్యకు శాశ్వత పరిష్కరించడానికి ఇరిగేషన్ శాఖ అధికారులతో అలుగు ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ఉర చెరువు వరద అలుగు వల్ల దిగువన ఉన్న ఇండ్లు పొలాలు దెబ్బతినకుండా అలుగు మార్పిడి చేయడం జరుగుతుందని త్వరలో అధికారుల ద్వారా పూర్తి నివేదికను తెప్పించుకొని శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుంది హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఇరిగేషన్ అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మే డే ను జయప్రదం చేయండి

- టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:**




139 వ మేడే ను జయప్రదం చేయాలని, మే డే స్ఫూర్తితో పని గంటల పెంపుకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, లివింగ్ వేతనంకై, పోరాడాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టియుసిఐ కార్యాలయంలో జరిగిన టి యు సి ఐ మణుగూరు ఏరియా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో మణుగూరు ఏరియా కార్యదర్శి బీ. మల్సూర్, సహాయ కార్యదర్శి బత్తుల. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వి. జానయ్య, నాయకులు పి. సంజీవరెడ్డి, జి. ముత్తయ్య, ఎం. రాజేందర్, ఎం. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:**

మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా న్యాయవాదులు శనివారం మండలంలోని రేగులగండి గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల్ లీగల్ సర్వీసెస్ చైర్మన్ కంబపు సూరి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రేగులగండి గ్రామ ప్రజలకు వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందచేశారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, చిర్ర రవికుమార్, సర్వేశ్వరరావు, పోచం భాస్కర్, పద్మావతి, సరస్వతి, నగేష్ కుమార్, రమేష్, గురు కృష్ణ, వెంకటరత్నం ఆర్ఎంపి సుభాని, కోర్టు సిబ్బంది, గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో నోట్ బుక్ పంపిణీ

- మండల విద్యాశాఖ అధికారి గడ్డం మంజుల

**కరకగూడెం, ప్రభాతవార్త:**



మండల విద్యా వనరుల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు 3,4,5వ తరగతుల విద్యార్థులకు వేసవి సెలవుల్లో హోంవర్క్ కోసం జిల్లా కలెక్టర్ విద్యా పై ప్రత్యేక శ్రద్ధతో డబల్ రూల్ నోట్ బుక్స్ ఐటీసీ సంస్థ ద్వారా పంపించారు. సదరు నోట్ బుక్స్ ఎంఈఓ గడ్డం మంజుల చేతుల మీదుగా నోట్ బుక్స్ పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి గడ్డం మంజుల మాట్లాడుతూ.. మండలంలోని 25 ప్రాథమిక పాఠశాలలకు 3, 4, 5వ తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సదరు నోట్ బుక్స్ ను విద్యార్థులకు అందించి వేసవి సెలవుల్లో విద్యార్థులకు రైటింగ్ స్కిల్ డెవలప్మెంట్ అయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది .

# మంత్రి తుమ్మలకు వినతిచేసుకున్న చిన్నశెట్టి యుగంధర్



**దమ్మపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**

నియోజకవర్గ నాయకులు చిన్నశెట్టి యుగంధర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతిచేసుకోవడం జరిగింది. మండలంలోని గండుగులపల్లిలో కలుసుకొని దమ్మపేట శివాలయం ఎదురుగా నూతన హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. స్పందించిన తుమ్మల ఆర్అండ్‌బి ఇఇతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే ఎస్టిమేషన్స్ తయారు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో యుగంధర్ మాట్లాడుతూ తుమ్మల ద్వారానే దమ్మపేట మండల అభివృద్ధి చెందిందని అన్నారు.

## మంత్రి ఉత్తమ్‌తో ఫోన్‌లో మాట్లాడిన తుమ్మల:

పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధాన్యం కొనుగోలు అంశంపై ఫోన్‌లో మాట్లాడారు. పలువురు రైతులు గండుగులపల్లిలో తుమ్మలను కలుసుకొని సమస్య తెలపగా వెంటనే తుమ్మల ఉత్తమ్‌తో మాట్లాడారు. రైతులకు రావల్సిన బోనస్ విషయంలో మిల్లర్‌లు కొంతమంది దళారులతో కుమ్మక్కై రైతులకు నష్టం జరిగే విధంగా చూస్తున్నారని ఈవిషయంపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి తుమ్మల చెప్పిన పలు సమస్యలపై ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పందించి అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారు.



# వక్ఫ్ బోర్డు సవరణలు రద్దు చేయాలి

- వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ ముస్లింల హక్కు
- మతపరమైన ఆస్తులపై కేంద్ర ప్రభుత్వ జోక్యం తగదు
- వక్ఫ్ ఆస్తులు ముస్లింల వారసత్వ సంపద
- వక్ఫ్ ఆస్తుల పవిత్రతను కాపాడాలని కరకగూడెంలో

## ముస్లింల శాంతియుత నిరసన, భారీ ర్యాలీ




**కరకగూడెం, ప్రభాతవార్త:**




వక్ఫ్ బోర్డులోని ప్రతిపాదిత సవరణలపై ముస్లిం సమాజం నుంచి రోజు రోజుకు ఆందోళన కార్యక్రమాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో వక్ఫ్ బోర్డులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన కొన్ని సవరణలను వ్యతిరేకిస్తూ శనివారం కరకగూడెం జామా మస్జీద్ నుండి కరకగూడెం తహసీల్దార్ కార్యాలయం వరకు మండల ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ ఆస్తుల పవిత్రతను కాపాడాలని శాంతియుత నిరసన తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించారూ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి చెందిన పవిత్రమైన ధార్మిక ,సామాజిక సంపదని వీటిని పరిరక్షించడం వాటి యొక్క అసలు లక్ష్యాలకు అనుగుణంగా వినియోగించడం వక్ఫ్ బోర్డు యొక్క ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించబడిన కొన్ని సవరణలు వక్ఫ్ బోర్డు యొక్క స్వయంప్రతిపత్తిని తగ్గించడమే కాకుండా వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో ప్రభుత్వ జోక్యానికి అవకాశం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేసారు. అలాగే ముస్లిం సమాజం వక్ఫ్ ఆస్తుల యొక్క పవిత్రతను వాటి యొక్క చారిత్రక ప్రాముఖ్యతను ఎంతో గౌరవిస్తుందని ఈ ఆస్తులు తరతరాలుగా మా మతపరమైన సామాజిక అవసరాలను తీర్చడానికి ఉపయోగపడుతున్నాయని వివరించారు. వీటి నిర్వహణలో ఎటువంటి మార్పులు చేసినా అది ముస్లిం సమాజం యొక్క మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని కావున వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలనీ లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. సీపీఎం మండల కమిటీ కన్వీనర్ కొమరం కాంతారావు ముస్లింల ర్యాలీకి మద్దతు తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ వట్టం కాంతయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. షేక్ సొందు పాషా, సయ్యద్ సజ్జాద్ హుస్సేన్, పఠాన్ యాకుబ్ ఖాన్, అక్బర్ ఖాన్, రఫీ, ఖలీల్, ఆరిఫ్, షేక్ యాకుబ్, గయాస్, సయ్యద్ అన్వర్, షేక్ అజ్జు, ఇలియాజ్, రియాజ్, ఎండీ ఖయ్యుమ్, పలు మస్జీద్ ల మోలిసాబ్ లు, మహిళలు , యువకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:**


మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు మణుగూరు, బూర్గంపాడు, మండలాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు శనివారం రూ.12,45,000 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశం

**దమ్మపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**

మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు పాల్గొనగా ఎమ్మెల్యే జారె ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేసే విధానం, అవలంభించాల్సిన ప్రమాణీకాలపై పలు సూచనలు, సలహాలు అందజేశారు.





# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ప్రముఖ వైద్యుడు నరసయ్య మృతికి నివాళులు..

**ఇల్లందు టౌన్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**



పట్టణంలోని ప్రముఖ సీనియర్ వైద్యులు రాచర్ల నరసయ్య (88) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆమ్ బజార్ లోని ఇంటి వద్ద (జనతా హాస్పిటల్ లో) మెడికల్ షాప్ అసోసియేషన్ సభ్యులు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు, అనంతారపు వెంకటాచారి, ప్రముఖ వైద్యులు డి.రవికుమార్ , డాక్టర్ టి.సుధాకర్, బిఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు దిండిగల రాజేందర్, టిడిపి పట్టణ అధ్యక్షులు ముద్రగడ వంశీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ, టిఆర్ఎస్ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, మాజీ మండల వీఆర్వో రామచంద్రయ్య, పట్టణ ప్రముఖ వ్యాపారులు మాట్లాడారు. తన జీవితం చివరి నిమిషం వరకు పేద పేదల పాలిటి వైద్యులుగా, వేలాది మందికి వైద్య సేవలు అందించారని, ఎప్పుడు చిరునవ్వుతో ఉంటూ రోగులకు ఆయన పలకరింపుతోనే సగం రోగం మటుమాయం అయ్యేదని అన్నారు. ఆయన మృతి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు. కరోనా సమయంలో కూడా తన వయసును లెక్క చేయకుండా రోగులకు ప్రాణాలకు తెగించి వైద్య సేవలు అందించారని తెలిపారు. డబ్బే ప్రధానంగా కాకుండా వైద్యసేవలు అందించిన ఘనత ఆయనదన్నారు. టేకులపల్లి, గుండాల, అల్లపల్లి మర్కోడు, కారేపల్లి, కామేపల్లి, ఇల్లందు మండల ప్రజలే కాకుండా ఇల్లందు పట్టణ ప్రజలకు కూడా వైద్య సేవలు అందించారన్నారు. డాక్టర్ నరసయ్య మృతితో ఏజెన్సీ ప్రాంతం ప్రముఖ వైద్యుని కోల్పోయిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు, కోశాధికారి జహీర్ అహ్మద్ ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ కోఆర్డినేషన్ చైర్మన్ తేలుకుంట్ల రజిని కుమార్, జిల్లా సభ్యులు కొత్తూరు రామారావు, సీనియర్ కెమిస్ట్ శ్యామ్, ప్రముఖ వైద్యులు కెమిస్ట్ శేఖర్, సాలయ్య , గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, ఇల్లందు మండల అధ్యక్షులు ఎండి యాకూబ్ , ప్రముఖ పట్టణ వైద్యులు సందీప్ గ్రామీణ వైద్యులు బి వెంకటేశ్వర్లు, రమేష్, సాలయ్య, వేణు, కొండలరావు, రాకేష్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన ఆపరేటర్‌లకు సి గ్రేడ్ పదోన్నతి పరీక్ష నిర్వహించాలి

- టీబీ జీకేఎస్ వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 19:**

డిఖి గ్రేడ్ అర్హత పొంది రెండు సంవత్సరాలు పూర్తి చేసిన ఈ. పి ఆపరేటర్ లకు సి గ్రేడ్ పదోన్నతి ప్రతిభ పరీక్ష నిర్వహించాలని కోరుతూ ఏరియా ఇంచార్జి జీఎం లక్ష్మీపతి గౌడ్ కు మణుగూరు ఏరియా టి బి జి కె ఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు శనివారం వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మస్తాన్, ముకేశ్, మునిగేల నాగేశ్వర రావు రాము, ఇమ్రాన్, కళ్యాణ్ కుమార్, శ్రీనివాస్ ఉద్యోగులు రాజేంద్ర ప్రసాద్, ఇసాక్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం అశ్వారావుపేట మండలంలో ముమ్మర పర్యటన చేసి ఇందిర బడిబాట కార్యక్రమాలకు సంబంధించిన అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో ఆయా పాఠశాలల్లో కల్పించిన మౌలిక వసతులను ఎమ్మెల్యే జారె పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పోషణపక్షం కార్యక్రమం ద్వారా గర్భిణీలకు నిర్వహించిన సీమంతపు వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసాలు చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగు పర్చడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ బడిబాట కార్యక్రమంకు శ్రీకారం చుట్టిందని ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఇంగ్లీష్‌మీడియంలో విద్యాబోధన, ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల సంఖ్య పెంచడం, నాణ్యమైన మధ్యాహ్నభోజనం, డిజిటల్ తరగతులతో బోధన, బాలికల సౌకర్యార్థం ప్రత్యేక టాయిలెట్స్ నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే జారె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంఇఓ , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసాలు

దమ్మపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:



పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నెమలిపేట అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు సామూహిక సీమంతపు వేడుక, చిన్నారులకు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు శనివారం ఘనంగా జరిగాయి. మల్లారం సెక్టార్ పరిధిలోని బంజారా కాలనీ, కల్యాణమండపం, వడ్లవారిబజార్, నల్లకుంట అంగన్‌వాడీ కేంద్రాల గర్భిణీలకు నెమలిపేట కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించి పౌష్టికాహార ఆవశ్యకతను వివరించారు. గర్భవతులకు కంభంపాటి వెంకటేశ్వరరావు సహకారంతో చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి రత్నమ్మ, ఎఎన్‌ఎం సరిత, ఉపాధ్యాయురాలు, అంగన్‌వాడీ టీచర్‌లు దేవి, పద్మ, విజయ, రమణ, ఆశా కార్యకర్త వరలక్ష్మి, కంభంపాటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్కేటింగ్‌లో పతకాల పంట

**- అభినందించిన ఎమ్మెల్యే జారె**

దమ్మపేట, రూరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త ;



మండల పరిధిలోని అంకంపాలెం గ్రామానికి చెందిన కొండ్రు శ్రీరాములు మునిమనుమరాలు జెజ్జర తేజస్వి ఇటీవల కేంద్రియ విద్యాలయం చెన్నై రీజనల్ స్పోర్ట్స్ మీట్ 2025 లో స్పీడ్ స్కేటింగ్ స్పోర్ట్స్ సబ్ జూనియర్ విభాగంలో చక్కని ప్రతిభ కనబరిచి మూడు పథకాలు సాధించింది. వన్ ల్యాప్‌లో స్వర్ణం, రెండు వేల మీటర్ల విభాగంలో రజతం, వెయ్యి మీటర్ల విభాగంలో రజతం సాధించి, నేషనల్ లెవల్ కాంపిటీషన్‌కు అర్హత సాధించింది. పతకాలు సాధించిన తేజస్వినికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అభినందనలు తెలిపారు. నేషనల్ లెవల్‌లో మరింత రాణించి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## తెలంగాణలో జరిగే అందాల పోటీలను రద్దు చేయాలి

**- పిఒడబ్ల్యు, పివైఎల్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి**

దమ్మపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:



తెలంగాణలో జరిగే 72వ ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని పిఒడబ్ల్యు డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గ, పివైఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రాష్ట్రకమిటీ పిలుపు మేరకు అందాల పోటీలను రద్దుచేయాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతం కాదు, ప్రభుత్వం నిర్వహించరాదని మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే ఈ పోటీలను రాష్ట్ర ప్రభుత ్వం రద్దుచేయాలని అన్నారు. అందాల పోటీల పేరుతో ఆడపిల్లలను వ్యాపార వస్తువుగా మార్చి కార్పొరేట్ కంపెనీలు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింపచుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడ సిగ్గుమాలిన చర్య అని అన్నారు. అందాల పోటీలు నిర్వహిస్తే తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని గొప్పలు చెప్పుకోవడం అవివేకానికి నిదర్శనమని అన్నారు. బ్రాండ్ ఇమేజ్ పోటీలు నిర్వహిస్తే రాదని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ఆకలి, ఆత్మహత్యలు లేని ఆడపిల్లలపై అత్యాచారాలు లేని తెలంగాణగా మారిస్తే ప్రపంచ మోడల్గా మారుతుందని అన్నారు. ఆడపిల్లలను విలాస వస్తువుగా మార్చే ఈ అందాల పోటీలను రద్దుచేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్స రామకృష్ణ, పండూరి వీరబాబు, కొండ్రు లక్ష్మి, బంగారమ్మ, గంగాధర్, ముత్తేశ్వరి, జోగ్గ, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## పౌష్టికాహారం పై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోండి

**- ఎంపీడీవో రవీందర్ రెడ్డి**

దమ్మపేట రూరల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దమ్మపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మల్లారం సెక్టార్ దమ్ము పేట వన్ అంగన్వాడి కేంద్రం లో పోషణ్ పక్వాడ్ పక్షం కార్యక్రమం సూపర్వైజర్ సాలమ్మ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో మండపాటి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అందిస్తున్న ఎంతో విలువైన పౌష్టికాహార పదార్థాలను గర్భిణీలకు, బాలింతలకు పిల్లలకు అందించడంలో టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే మంచి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్య విషయంలో జాగ్రత్తలో పాటించాలని రవీందర్ రెడ్డి సూచించారు. అర్బన్ కాలనీ దమ్మపేట వన్ కేంద్రంలో ఇద్దరు గర్భిణీలకు సూపర్వైజర్ సాలమ్మ టీచర్ చక్రపు సుమతి ఆధ్వర్యంలో శ్రీమంతాలు నిర్వహించారు. అనంతరం తల్లులకు తక్కువ ఖర్చు గల విలువైన పోషక పదార్థాలు అయినా వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, తదితర స్టాల్స్ ను ఏర్పాటు చేయగా అధికారులు పరిశీలించారు. అనంతరం పిల్లలచే హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించి పోషన్ పక్వాడ్ పక్షం పై సూపర్వైజర్ సాలమ్మ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కే. రత్నం, గ్రామపంచాయతీ సెక్రటరీ సంజీవరెడ్డి, ఏఎన్ఎం జోగమ్మ, అంగన్వాడీ టీచర్లు చక్రపు సుమతి, గోళ్ల సీతారావమ్మ, బేగం ,అలివేలు ,ఆశా వర్కర్ రమణ తల్లులు హాజరైన వారిలో ఉన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ జన్మదిన వేడుకలు

దమ్మపేట రూరల్ ,ఏప్రిల్ 19 ప్రభాతవార్త :



మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలను దమ్మపేట మాజీ సొసైటీ అధ్యక్షులు మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు ఆయన నివాసంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో రావు జోగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేశారు. టపాసులు కాల్చి సంబరాలు జరిపారు. అందరికీ కేకు, మిఠాయిలు పంచారు.కార్యక్రమంలో ఉద్యమ నాయకురాలు తూత నాగమణి, ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, మాజీ ఎంపీటీసీ లలిత, నియోజకవర్గ నాయకులు పూజ, భరత్, సోయం వీరభద్రం, రవి, నాగేంద్ర, ప్రసాద్, రవీంద్ర, నాగరాజు, గాజుబోయిన యేసు, యార్లగడ్డ బాబు ,చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యార్థులు చదువుకోవాలి

దమ్మపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఎఐడి ప్రతినిధి ఎన్ మోహన్ పేర్కొన్నారు. శనివారం ఎఐడి ఎన్‌జిఓ ఆధ్వర్యంలో మండలంలోని నాచారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి నోట్‌పుస్తకాలు అందజేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ చెడు మార్గాలకు దూరంగా ఉండి మంచి అలవాట్లు అవలర్చుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో వ్యక్తిత్వ వికాసం, ఇతర నైపుణ్యాతా తరగతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఎఐడి ఎన్‌జిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

దమ్మపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

నేడు అనగా ఆదివారం దమ్మపేట మండలంలో ఇందిరా బడిబాట, పలు అభివృద్ధి కార్యక్రమాలలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొననున్నారు. మండలంలోని నాగుపల్లి, ముసలిబంధం చెరువు, నాయుడుపేట, గున్నేపల్లి, ఆకినేపల్లి, దమ్మపేట, లింగాలపల్లి గ్రామాలలో జరుగు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని క్యాంప్ కార్యాలయ సిబ్బంది కోరారు.

# ఫలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి కృషి

- పొన్నెకల్లు ఎస్సీ కాలనీలో విద్యుత్ లైన్ సమస్య పరిష్కారం
- ఎమ్మెల్యే కనకయ్య, గోపాల్ రెడ్డి, ట్రాన్స్ కో అధికారులకు

కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కామేపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :





కామేపల్లి మండలం పొన్నెకల్ ఎస్సీ కాలనీలో నివాస గృహాల పైన ప్రమాద భరితంగా 11 కేవీ విద్యుత్తు లైన్ ఉండడం వలన కాలనీవాసులు నానా అవస్థ లు పడుతున్నారు.గతంలో అనేక ప్రమాదాలు కూడా జరిగాయి.వర్షాకాలం లో షార్ట్ సర్క్యూట్ వల్ల కరెంట్ షాక్ తో అనేక ప్రమాదాలు జరగడం జరిగింది.గత 10 సంవత్సరాల నుండి అనేక సార్లు అధికారుల కు చెప్పిన పట్టించుకున్న పాపా న పోలేదు.ఈ లైన్ కింద ప్రస్తుతం ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులు జరుగుతు న్నాయి.విద్యుత్ లైన్ వల న జరుగుతున్న ప్రమాదాల విషయంను ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య దృష్టికి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారె డ్డి తీసుకెళ్లగా తక్షణమే స్పం దించి కొత్త లింగాల ట్రాన్స్ కో ఏడి ఆనంద్ కుమార్, ఏఈ ఎన్.శ్రీనివాసులు న సమస్య ను పరిష్కరించాలని ఆదేశించారు.దీంతో వారు తక్షణమే స్పందించిన ఏడి, ఏ ఈ శనివారం పాత స్తంభాలను తొలగించి కొత్త పొడవు స్తంభాలను ఏర్పాటు చేసి అతి ఎత్తు నుండి 11కేవీ వైరింగ్ ను ఏర్పాటు చేయటం వలన సమీప లైన్ల కింద ఉన్న గృహాల వారిని ప్రమాదాల బారిన పడ కుండా కాపాడడం జరిగిందని స్థానిక ఎస్సీ కాలనీ వాసులు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, పార్టీ నాయకులకు, ఏడి వై వి ఆనంద్ కుమార్,ఏఈ ఎన్.శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్య క్షులు గింజల నరసింహారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగండ్ల వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెల వసంతరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లభనేని అశోక్, హనుమంచినేని రమేష్, ఆలే టి కిరణ్, రాజుల వెంకన్న,బ ద్రి, దైద ప్రేమ్ కుమార్, గద్దల రమేష్, సునీల్, మధు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

తల్లాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని పాల ఉత్పత్తిదారులకు రూ. 1,50,000లు బోనస్‌గా పంపిణీ చేస్తున్నట్లు ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు పల్నాటి సత్యం తెలిపారు. మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయయ సహకార సంఘం నందు కృష్ణా మిల్క్ యూనియర్ బోనస్ పంపిణీ కార్యక్రమం శనివారం ఆ సంఘ సూపర్‌వైజర్ ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పల్నాటి సత్యం మాట్లాడుతూ సంస్థ చైర్మన్ చలసాని ఆంజేయులు ఆధ్వర్యంలో కృష్ణా మిల్క్ యూనియన్ మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. బోనస్ పంపిణీ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులుకు పాడి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల శీతలీకరణ సంఘ ప్రెసిడెంట్లు అయిలూరి కృష్ణవేణి, శీలం సత్యవతి, శీలం రామకృష్ణారెడ్డి, పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త :



అవకాశాలకు అనుగుణంగా తన శక్తి మేరకు సమన్వయంతోనే వైరా నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తున్నానని ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని శక్తి వంచన లేకుండా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యేలా పని చేస్తున్నట్లు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలం కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణమందు విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం ఎజెండాగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అందరి ఐక్యతతోనే ముందు సాగుతున్నానని తెలిపారు. రాజు యువ శక్తి ప్రతి గ్రామంలో అర్హులైన వారికి లక్షలు నుండి నాలుగు లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. 350 కోట్లు నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో 50 కోట్ల రూపాయలకు పైగా నిధులతో రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. వైరా నియోజకవర్గంలో మూడు గోడౌన్లు మంజూరు కాగా సింగరేణి మండలంలో గోడౌన్ ఏర్పాటుకు సంబంధించి ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావును స్థలం అడగగా పది ఎకరాలు భూమి ఇస్తున్నట్లు తెలిపారు. స్థలదాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రమైన కారేపల్లి లో మూడు కోట్లకు పైగా ప్రత్యేక నిధులతో అంతర్ రహదారులు ఇతర సౌకర్యాలు ఏర్పాటు పూర్తి చేస్తామన్నారు. మే నెలకొరలోపు మండలంలో 8 కోట్ల రూపాయలకు పైగా నిధులతో రహదారుల పనులు ప్రారంభమవుతాయన్నారు. ఆర్థికపరంగా గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేయడంతో ప్రస్తుతం నెలకు 450 కోట్లు వడ్డీలు చెల్లించే పరిస్థితి ఏర్పడిందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం దేవేంద్ర గౌడ్ ఎస్ టి ఏ సంజీవ రాణి పర్సా ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ ఇమ్మడి తిరుపతిరావు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ పెదపోయిన ఉమాశంకర్ బానోత్ రామ్మూర్తి నాయక్ దారావత్ బద్రి నాయక్ గడ్డం వెంకటేశ్వర్లు అడ్డగోడ ఐలయ్య గుగులోతు భీముడు హీరా లాల్ ఎండి యాకూబ్ పాషా ధారావత్ వినోద్ నాయక్ మేదరి వీర ప్రతాప్ తోని తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించాలని ర్యాలి

తల్లాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

రాజ్యాంగాన్ని పరిరక్షించడం కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై భీమ్, జై అంబేద్కర్, మోడి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. శనివారం స్థానిక ఆర్‌బి గార్డెన్ నుండి నాయకులు ప్రదర్శనలో పాల్గొని నినాదాలు చేశారు. మోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధి, రాహుల్‌గాంధీలపై అక్రమ కేసులు బనాయిస్తూ ఈడి ఛార్జ్ షీట్లు వేస్తుందని బిజెపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, దగ్గుల రఘుపతిరెడ్డి, కాపా సుధాకర్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, జక్కంపూడి కిషోర్, వారాల అజయ్, అడపా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు బస్ సర్వీసు ఏర్పాటుకు ప్రాధాన్యత

- నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే

కారేపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వైరా శాసనసభ్యులు మాలో రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ సమీపంలో గల కోట మైసమ్మ దేవాలయం వద్ద శనివారం ఇల్లందు వయా కారేపల్లి కమలాపురం ద్వారా ఖమ్మం వెళ్లేందుకు ఇల్లందు బస్సు డిపో ఏర్పాటుచేసిన నూతన బస్ సర్వీసును వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు స్థానికులు తమకు బసౌకర్యం కావాలని విన్నవించిన క్రమంలో ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన బస్ సర్వీస్ ఏర్పాటుతో దాదాపు 50 గ్రామాల ప్రయాణించటానికి అందుబాటులో ఉంటుందన్నారు. పలు గ్రామాలకు సంబంధించి బస్సు సౌకర్యం కల్పించాలని వచ్చిన విజ్ఞప్తులను సంబంధిత ఆర్టీసీ డిపో మేనేజర్ కు తెలియజేయడం జరిగిందని త్వరలోనే ఆ ప్రాంతాల్లో బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం దేవేంద్ర గౌడ్ ఎస్ టి ఏ సంజీవ రాణి పర్సా ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ ఇమ్మడి తిరుపతిరావు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ పెదపోయిన ఉమాశంకర్ బానోత్ రామ్మూర్తి నాయక్ దారావత్ బద్రి నాయక్ గడ్డం వెంకటేశ్వర్లు అడ్డగోడ ఐలయ్య గుగులోతు భీముడు హీరా లాల్ ఎండి యాకూబ్ పాషా ధారావత్ వినోద్ నాయక్ మేదరి వీర ప్రతాప్ తోని తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

తల్లాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త



పేదింటి మహిళలు వివాహాలు చేసుకోవడానికి ఎంత ఖర్చయినా వెనుకాడకుండా ప్రభుత్వం కళ్యాణలక్ష్మి చెక్కులు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మంజూరు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో తహశీల్దార్ వి. సురేష్ కుమార్ అధ్యక్షతన శనివారం 70 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నా పేదింటి మహిళలకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, దొబ్బల సౌజన్య, కటికి కిరణ్‌కుమార్, పుచ్చకాయల వీరభద్రరావు, రాయల రాము, దుండేటి వీరారెడ్డి, అడపా అనిల్, తుమ్మలపల్లి రమేష్, తాళ్ళ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**- మత సామరస్యతను కాపాడే బాధ్యత మనది**

**- ఘనంగా రన్ ఫర్ జీసస్**

**- ఏపిసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్**

కల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:




మత సామరస్యతను కాపాడాలని దేశ పౌరులుగా అట్టి బాధ్యత మన మీద ఉన్నదని ఏపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడు మార్గంలో నడవకుండా ఏసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని అన్నారు. క్రైస్తవ ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే ,ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసు క్రీస్తు యొక్క సిలువ మరణ పునర్థానములను ప్రకటిస్తూ యేసు కొరకు పరిగెత్తుట రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఏసు క్రీస్తు ప్రభువు మరణం ద్వారా సర్వ మానవాళికి పాప క్షమాపణ కలిగిందని అన్నారు. ఏసుక్రీస్తు ప్రభువు వారు నేర్పించిన బోధ ప్రేమ,శాంతి, సమాధానము దేశంలో నెలకొల్పబడాలని అందుకు క్రైస్తవులందరూ ప్రార్థించాలని తెలియజేశారు. రాష్ట్రంలో పలుచోట్ల క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని క్రైస్తవులు ఐక్యంగా ఉంటూ జరుగుతున్న దాడులను అందరు ముక్తకంఠంగా ఖండించాలని తెలిపారు. క్రీస్తు ప్రేమను తెలియజేస్తున్నా క్రైస్తవుల పై ఎందుకు దాడులు చేస్తున్నారో అర్థం కావట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవ సమాజం అంతా దేశము,రాష్ట్ర క్షేమం కొరకు ప్రార్థించాలని కోరారు. అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఎన్‌ఎస్పి క్రాస్ రోడ్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. ఏపిసిసి మండల అధ్యక్షులు తెల్ల ఎబినేజర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ తో కలిసి ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి. నిర్మల్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమం అధ్యంతం క్రైస్తవ మత పెద్దల ప్రార్థనలతో అత్యంత భక్తిశ్రద్ధలతో క్రీస్తు కొరకు పరిగెత్తారు. ఈ కార్యక్రమంలో ఏపిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షులు టి.ఎబినేజర్, ఫాదర్ సురేష్, రెవ భాస్కర్, గౌరవ అధ్యక్షులు టి.సంజీవరావు, ఉపాధ్యక్షులు పి. దయాకర్, కార్యదర్శి ఎం.జాన్ పరంజ్యోతి, కె.మహేష్ ,సమర్పన్ పాల్, రాజశేఖర్, సుందర్ రాజు, ఫ్యాట్ అధ్యక్షులు జయరాజు, నియోజకవర్గ కన్వీనర్ కేనడిరాజ్,ఆయామండలాల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో క్రైస్తవ పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తినాలి

కల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:

మండల పరిధిలో చంద్రుపట్ల సెక్టార్ పరిధి నందు రఘునాథ్ గూడెం గ్రామపంచాయతీ నందు రఘునాథ్ గూడెం ఒకటవ అంగం వాడి కేంద్రంలో శనివారం పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తినాలని సూచించారు. చిరుధాన్యాలు ఆవశ్యకత గురించి తెలియజేశారు. పౌష్టికాహారం ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. లోప పోషణ లేకుండా చూడాలని పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలియ జేశారు. అంగన్ వాడి కేంద్రంలో ఇచ్చే ఆరోగ్య లక్ష్మి భోజనం క్రమం తప్పకుండా తల్లులు పిల్లలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సుజాత, స్కూల్ టీచర్లు నవ్య, ఏ ఎన్ ఎమ్ ఉమాదేవి, అంగం వాడి టీచర్స్ రేవతి, ప్రియాంక, ఆశ, సావిత్రి, శారద, ఆయాలు, తల్లులు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## 21, 22, తేదీల్లో శంషాబాద్‌లో రాష్ట్ర మహాసభలు..

**- ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మటూరి**

సత్తుపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త :




ఈనెల 21. 22 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోతెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం సత్తుపల్లి పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులు కు కరపత్రాలు పంచి మహాసభ లు విజయవంతం కోసం ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికులకు 1996 చట్టం ప్రకారం నిర్మాణ రంగ కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి సంక్షేమ బోర్డు నుంచి నెలకు 5000 రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలనిభవన నిర్మాణ కార్మికుడు ప్రమాద బీమా ను పది లక్షలకు పెంచాలని సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని నిర్మాణ కార్మికుడు కూతురు వివాహ కానుకకు లక్ష రూపాయలు ఇవ్వాలని ప్రసూతి సహాయం లక్ష రూపాయలు ఇవ్వాలని నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కంచి శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులు వల్లూరు శీను షేక్ రహీం తుళ్ళ సత్యనారాయణ వీరబాబు అనవత్ కృష్ణ పీట్ల వెంకటేశ్వరావు రాంబాబు వెంకటేశ్వరరావు పుల్లారావు సురేష్ ప్రసాదు వెంకటరెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సమంత సి.హెచ్.పిలో డి.ఎఫ్.డి.ఎస్ సిస్టం అమలు చేయాలి

**- ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్**

సత్తుపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త :



సింగరేణి సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డి.జి.ఎం సోమశేఖర్ ను ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ శనివారం కలిసిసి.హెచ్.పి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి సింగరేణిలో సమిష్టి కృషితో అత్యధికంగా బొగ్గు రవాణా చేస్తున్న ఉద్యోగులకు , అధికారులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. సింగరేణి సంస్థ దేశంలో బొగ్గు పారిశ్రామిక రంగంలో అధునాతన టెక్నాలజీని ఉపయోగిస్తూ బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తుంది అని రజాక్ తెలియజేశారు. సింగరేణిలో అదునాతన టెక్నాలజీ డి.ఎఫ్.డి.ఎస్.ఎస్ ( డ్రై ఫాగ్ డస్ట్ సపరేషన్ సిస్టం ) డస్ట్ నియంత్రించుటకు త్వరగా అమలు చేసి కార్మికుల ఆరోగ్యం , సంక్షేమానికి కృషి చేయాలని అధికారులను రజాక్ కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ , బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు రిషీశ్వరరావు , సీతారామరాజు , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , కోటేశ్వరరావు ( ఇంచార్జ్ ఫిట్ సెక్రెటరీ , జే.వి.ఆర్ ఓసి ) , నాయకులు రామకృష్ణ , రమేష్ , వెంకన్న , నాగేందర్ రావు , వెంకటేశ్వర్లు , నవీన్ , రత్నాకర్ , మురళి , రమేష్ , నగేష్ , మోహన్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.




## అంగన్వాడి కేంద్రాల్లో పోషన్ పక్వాడ్ పక్షం కార్యక్రమాలు..

**- హాజరైన వైద్యాధికారి, ప్రాజెక్టు అధికారినిలు**

సత్తుపల్లి ఏప్రిల్ 19 ప్రభాతవార్త :




రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల ఎనిమిదో తేదీ నుంచి 22వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాల్లో పోషన్ పక్వాడ్ పక్షం కార్యక్రమాలు ప్రాజెక్టు అధికారి ఎన్ కనకదుర్గ ఆధ్వర్యంలో అయ సర్కిల్ సూపర్వైజర్లు, టీచర్లు అంగన్వాడి కేంద్రాల్లో ముమ్మరంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని గంగారం, అయ్యగారి పేట సర్కిల్ పరిధిలో ప్రాజెక్ట్ అధికారి ఎన్ కనకదుర్గ సూపర్వైజర్లు గంగాజలం,మహాలక్ష్మి, ఆధ్వర్యంలో శనివారం గంగారం రైతు వేదిక, రామానగరం గ్రామంలో పోషణ్ పక్వాడ పక్షం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పై రెండు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాలకు గంగారం ప్రాథమిక వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అవినాష్ ప్రాజెక్టు అధికారి కనకదుర్గ లు హాజరై గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తల గురించి పోషకాహార పదార్థాలు తదితర వాటిపై వివరించారు. ముఖ్యంగా పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో క్రమం తప్పకుండా తీసు కోవాలని వారు సూచించారు. రక్తహీనత గురించి, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి తగిన బలమైన పోషక ఆహార పదార్థాలను అందించాలని డాక్టర్ అవినాష్ కనకదుర్గ లు సూచించారు. వెయ్యి రోజుల యొక్కప్రాముఖ్యత గురించి, జీరో నుండి రెండు సంవత్సరాలలోపు పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆరోగ్య విషయాలు గురించి వారు వివరించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించి, పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పోషణ్ పక్వాడ్ పక్షంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు గంగాజలం, మహాలక్ష్మి, లతోపాటు పోషణ అభియాన్ కోఆర్డినేటర్ ప్రసాద్ ఏఎన్ఎం సునీత అంగన్వాడి టీచర్లు భారతి,సర్వేశ్వరి, సౌభాగ్యం, సుజాత, జ్యోతి, షకీలా బేగం,సీతా, పుష్పావతి, కృష్ణకుమారి,గంగాభవాని విజయలక్ష్మి,లలిత, రమాదేవి శిరోమణి, సత్యవతి, తదితర మహిళలు హాజరైన వారిలో ఉన్నారు.

## జలగం వెంకటరావు పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ వితరణ

కల్లూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:



సత్తుపల్లి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు పుట్టినరోజు సందర్భంగా కల్లూరు మండలం పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన సాయిని రామారావు కల్లూరు నూతన బస్టాండ్ లో శనివారం ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ప్రయాణికులు,ఆర్టీసీ సిబ్బంది వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు వారికి స్వాంతన కల్పించాలని సంకల్పంతో మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ చేయడం పట్ల ప్రయాణికుల తరపున మజ్జిగ దాత సాయిని రామారావుకి ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

# భూ వివాదాల శాశ్వత పరిష్కారానికే భూ భారతి చట్టం

**- హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు చక్కని అవకాశం**

**- పాలేరులో భూ భారతి అవగాహన సదస్సు హాజరైన ఇన్‌చార్జ్ కలెక్టర్ డాక్టర్ పీ.శ్రీజ**

కూసుమంచి, ఏప్రిల్ 19, (ప్రభాతవార్త) :





భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పీ శ్రీజ అన్నారు. శనివారం కూసుమంచి మండలం పాలేరులోని బీ.వి.ఆర్. కళ్యాణ మండపంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సును ఖమ్మం ఆర్డీవో నరసింహారావుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్ట అమలుకు పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేయడం హర్షణీయమని అన్నారు. భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై జిల్లాలో అవగాహన సదస్సులను నిర్వహించుకుంటున్నట్లు అన్నారు. గత ధరణిలో లేని అనేక వెసులుబాటులను నూతన చట్టం భూ భారతిలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. భూ భారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఇన్ చార్జ్ కలెక్టర్ వివరిస్తూ, చట్టంలో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాలకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం, భూములకు సంబంధించి అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. పాత పోర్టల్ ధరణి నుండి కొత్త పోర్టల్ భూ భారతికి షిఫ్ట్ అవుతున్నందున లోటుపాట్లు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళడానికి పైలట్ స్టడీకి రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసిందని, అందులో మన జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని, ఇది రాష్ట్రం తరఫున పెద్ద బాధ్యతని, అందరం కలిసి నెరవేర్చాలని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ చేశామన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నరసింహరావు భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశానికి సంబంధించి భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత వస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికి అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేశ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, కూసుమంచి తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవోలు వేణుగోపాల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి వాణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టంతో భూసమస్యలు శాశ్విత పరిష్కారం

**-భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్, పాలేరు ఇంచార్జ్ అధికారిణి ఎం.రాజేశ్వరి వెల్లడి**

నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్తః





భూ భారతి చట్టంతో భూసమస్యలు శాశ్వితంగా పరిష్కారమౌతాయని భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్, పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ అధికారిణి ఎం.రాజేశ్వరి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం భూసమస్యలను శాశ్విత పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందని, గ్రామాలలో చేపడుతున్న రెవెన్యూ సదస్సులలో భూసమస్యల పరిష్కారానికి ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె చెప్పారు. శనివారం నేలకొండపల్లి, మంగాపురంతండా గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను ఆమె సందర్శించి తనిఖీ చేసారు. ఈ సందర్బంగా భూసమస్యలకు సంభందించి ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిష్టర్‌లు, ధరఖాస్తుదారులకు ఇస్తున్న రసీదులు, ఏయే సమస్యలపై ధరఖాస్తులు వస్తున్నాయనేది ఆమె పరిశీలించారు. భూసమస్యల పరిష్కారానికి ధరఖాస్తు చేసుకున్న రైతులతో ఆమె సమస్యలను అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టం పై అవగాహన కల్పించారు. మంగాపురంతండా లో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూసమస్యలకు సంభందించి 223 ధరఖాస్తులు, నేలకొండపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో 52 ధరఖాస్తులను అధికారులు స్వీకరించి రసీదులను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ప్రత్యేక తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, ఆరైలు, అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీడీవో కార్యాలయం సందర్శించిన ఇన్‌చార్జ్ కలెక్టర్



కూసుమంచి, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త) :

భూభారతి చట్టం అమలుకు సంబంధించి పాలేరులో నిర్వహించనున్న అవగాహన సదస్సుకు హాజరు కానున్న జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ డాక్టర్ పీ శ్రీజ మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఎంపీడీవో, ఎంపీవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో పైలట్ ప్రాజెక్ట్ కింద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ఎంతవరకు వచ్చింది, నిత్యం పర్యవేక్షణ చేయాలని కోరారు. అంతే కాకుండా రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించి దరఖాస్తులను పరిశీలించి, నివేదిక రూపొందించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇప్పటికే నిర్మాణం మొదలుపెట్టిన వారికి రూ.లక్ష చెక్కులు కూడా అందించామని తెలిపారు. రాజీవ్ యువవికాసం దరఖాస్తులు పరిశీలిస్తున్నామని, ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందిన వెంటనే తదనుగుణంగా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంజనీ అరెస్టు



నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్తః

ఏఐసిసి జాతీయ నాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల పై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఛార్జీషీట్ వేయడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్ నగరం లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్ కార్యాలయం వద్ద యువజన కాంగ్రేస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో రాష్ట్ర యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీని అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ ధర్నాలో పాల్గొన్న మరి కొందరు యువజన కాంగ్రేస్ నాయకులను కూడా పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు.

# పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**-రూ,500 రూపాయల బోనస్‌తో పెరిగిన సన్న బియ్యం సాగు**
**-సన్న బియ్యం పంపిణీతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ కు అడ్డుకట్ట**
**- సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన మంత్రి తుమ్మల**



*రఘునాథపాలెం ఏప్రిల్ 19 ప్రభాత వార్త*

దేశంలో పేదలకు సన్న బియ్యం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే నని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా శనివారం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో లబ్ధిదారుడు గుడిబండ్ల రాజారావు ఇంటిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పోలీసు కమీషనర్ సునీల్ దత్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. కూలీ చేసుకునే కుటుంబం నేడు సంతోషంతో సన్న బియ్యం భోజనం చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రేషన్ కార్డుల ద్వారా అందించే దొడ్డు బియ్యం బయట మార్కెట్ లో 10 రూపాయలకు అమ్ముకొని, కూలీ చేసిన డబ్బులతో సన్న బియ్యం కొనుక్కోవాల్సి వచ్చేదని తెలిపారని, ప్రస్తుతం ప్రతి సభ్యునికి ప్రభుత్వం అందించే సన్న బియ్యంతో సంతోషంగా భోజనం చేస్తున్నారని మంత్రి అన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా రైతులకు కూడా లాభం జరగాలని ప్రభుత్వం క్వింటాల్ సన్న ధాన్యంపై మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ చెల్లించి రైతుల నుంచి కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో దిగుబడి అధికంగా వస్తుందని రైతులంతా దొడ్డు బియ్యం మాత్రమే సాగు చేసేవారని, నేడు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కారణంగా 20 శాతం ఉన్న సన్న వడ్ల సాగు ఇప్పుడు 80 శాతం వరకు పండిస్తున్నారని అన్నారు. పేదలు కూడా ధనవంతులు లాగా సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, సన్న బియ్యం పంపిణితో రీసైక్లింగ్ కు అడ్డుకట్ట వేశామని అన్నారు. సన్న బియ్యం పంపిణీ అర్హులకు మాత్రమే అందాలని ఎక్కడా పక్క దారి పట్టకుండా అధికారులు జాగ్రత్త వహించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని పేదలు సక్రమంగా వాడుకోవాలని మంత్రి కోరారు. అంతకుముందు రఘునాథపాలెం మండలం బూడిదంపాడు పుటాని తండా జెడ్పి రోడ్డు నుంచి వాంకుడో త్ తండా రోడ్డు వరకు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి రోడ్డు నిర్మాణం, బూడిదంపాడు ఎస్సీ కాలనీ నందు 80 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, ఆర్ అండ్ బి రోడ్డు నుండి బూడిదంపాడు గ్రామం వరకు రూ. 150 లక్షల అంచనాలతో నిర్మించనున్న అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, మండల నాయకులు ఆత్మ చైర్మన్ గిరిశాల వెంకటేశ్వర్లు దుద్దుకూరు వెంకటేశ్వర్లు పోటు ప్రసాదు తదితర తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార విస్తరణ దిశలో సింగరేణి తొలి అడుగు విజయవంతం

**- ఇదే స్ఫూర్తితో ఇతర ఖనిజాల ఉత్పత్తికి ముందడుగు సీఎండీ బలరామ్**

*కొత్తగూడెం, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:*

2025 సింగరేణి ఇతర రాష్ట్రాల విస్తరణలో తొలి అడుగుగా ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గనిని విజయవంతంగా ప్రారంభించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో ఇతర రాష్ట్రాల్లో, ఇతర దేశాల్లో మరిన్ని గనులు, ఇతర ఖనిజ ఉత్పత్తులను కూడా చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. నైనీ బొగ్గు గని ప్రారంభంతో సింగరేణి ఎక్కడైనా విస్తరించగలదన్న భరోసా, నమ్మకం అందరిలో కలిగిందన్నారు. నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించిన సందర్భంగా శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు సీఎండీ ఎన్.బలరామ్‌కు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. చైర్మన్ మాట్లాడుతూ నైనీ బొగ్గు బ్లాకు సాధన వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో పాటు, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే, వివిధ శాఖల అధికారుల సహకారం ఉందని, తాను ఈ ప్రక్రియలో సమన్వయ బాధ్యతను స్వీకరించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.





తొమ్మిదేళ్ల సుదీర్ఘకాలంలో అనేక మంది మాజీ సింగరేణి అధికారులు కూడా తమ వంతుగా కృషి చేశారని వారికి అభినందనలు తెలిపారు. సింగరేణి సంస్థ ఇకపై కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థ గానే కాకుండా ఇతర ఖనిజాల ఉత్పత్తి సంస్థగా కూడా ఎదగనున్నదని, థర్మల్ విద్యుత్తుతో పాటు, పునరుత్పాదక విద్యుత్తు రంగంలో కూడా విస్తరించనున్నదని తెలిపారు. ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్, గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీ రాజకుమార్ మాట్లాడుతూ నైనీ సాధన లో రాష్ట్ర ప్రభుత్వం చొరవతో పాటు చైర్మన్ ఎన్.బలరామ్ ప్రత్యేక కృషి ప్రశంస నీయమని పేర్కొంటూ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో సమావేశంలో అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, అధికారుల సంఘం నాయకులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రతినిధులు కూడా నైనీ బొగ్గు గనిని సింగరేణి సాధించటం ఒక చారిత్రక ఘట్టమని, దీనిలో చైర్మన్ కృషి ఎంతో ఉందని ప్రశంసలు కురిపించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)ఎస్.డి.ఎం.సుభాని నైనీ బొగ్గు గని నుండి తీసిన తొలి బొగ్గు పెళ్ళతో చైర్మన్ ఉన్న చిత్రపటాన్ని జ్ఞాపికగా బహూకరించి శాలువతో సన్మానించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) సత్యనారాయణ రావు, డెరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ రావు, డెరెక్టర్ (పి.పి అండ్ పా) వెంకటేశ్వర్లు, జి.ఎం. (సీపీపీ) మనోహర్, కార్పోరేట్ విభాగాల అధిపతులు, హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి జీఎం (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖర్ రావు, ఆయా ఏరియాల జీ.ఎం లు పాల్గొన్నారు.

# జె.ఇ.ఇ. మెయిన్స్ ఫలితాలలో హార్వెస్ట్‌దే ప్రథమ స్థానం

**హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, పార్వతీరెడ్డి**

*ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 19, ప్రభాత వార్త:*

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో హార్వెస్ట్ దే జిల్లాలో ప్రథమ స్థానం మని, జాతీయ స్థాయిలో 17వ ర్యాంకు సాధించడమే కాకుండా, జిల్లా ప్రథమ, తృతీయ స్థానాలు సాధించడం అభినందనీయమని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపల్ పార్వతీరెడ్డిలు తెలిపారు. తమ కళాశాల విద్యార్థి బి.సాయిచరణ్ జనరల్ (ఈ.డబ్ల్యూ.ఎస్) జాతీయస్థాయి 17వ ర్యాంకు సాధించడం తమకెంతో గర్వకారణమన్నారు. బి. సిద్ధార్థ్ 297వ ర్యాంకుతో జిల్లా తృతీయస్థానాన్ని కైవసం చేసుకోవడం



జరిగిందన్నారు. తరావాత స్థానాలలో ఎన్.రాఘవేంద్ర నవనీత్ 2704వ జనరల్ ర్యాంకు, డి.శ్రీనివాస్ గౌతమ్ రెడ్డి (1046) , ఎం.నాగ యశ్వంత్ 1458 సాధించి తమ కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని వెల్లడించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# సింగరేణి హైస్కూల్లో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి మంజూరు

**- ఈ ఏడాది నుంచి తరగతుల ప్రారంభం**




*కొత్తగూడెం, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:*

2025 సింగరేణి ప్రాంతంలో కార్మికుల పిల్లలకు సెంట్రల్ సిలబస్ తో కూడిన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తీసుకున్న ప్రత్యేక చొరవతో సత్ఫలితానిచ్చింది. రామగుండం2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్ సెక్టర్3 పాఠశాలలో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి మంజూరు అయింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ శాఖ నుండి ఆ పాఠశాలకు అప్లికేషన్ ను మంజూరు చేస్తూ ఏప్రిల్ 19వ తేదీన సర్టిఫికెట్ జారీ అయింది. సింగరేణి విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్న ఉద్దేశంతో ఏడాది క్రితం సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్ సీ.బీ.ఎస్.ఈ వారిని సంప్రదించారు. సింగరేణి పాఠశాలలు అన్ని రకాల సౌకర్యాలతో, ల్యాబ్‌లు, క్రీడ మైదానాలు విశాలమైన తరగతి గదులు వంటి వసతులతో ఉన్నాయని, తగిన అర్హతలు గల బోధనా సిబ్బంది కూడా ఉన్నందువల్ల కార్మికుల పిల్లలకు ఉన్నత స్థాయి విద్యను అందించేందుకు ఈ పాఠశాలల్లో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతించాలని కోరారు. దీనిపై గత ఏడాది డిసెంబరు నెలలో సీ.బీ.ఎస్.ఈ అధికారుల బృందం రామగుండం2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్‌ను గత ఏడాది డిసెంబర్‌లో ఈ ఏడాది ఫిబ్రవరిలో సందర్శించి అక్కడ గల వసతుల్ని పరిశీలించారు. సీ.బీ.ఎస్.ఈ బోధనకు ఈ పాఠశాల అనుకూలంగా ఉందని గుర్తించారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఈ పాఠశాలకు తమ ఆఫ్లియేషన్ (3630560) మంజూరు చేస్తూ సర్టిఫికేట్ ను జారీ చేసింది. 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు సీబీఎస్ఈ తరగతులకు అనుమతులు ఇచ్చింది. దీంతో ఈ విద్యాసంవత్సరం నుంచి ఇక్కడ సీ.బీ.ఎస్.ఈ విద్యాబోధన ప్రారంభం కానుంది. సీ.బీ.ఎస్.ఈ బోధనతో సింగరేణి పాఠశాలలకు పూర్వవైభవం చేకూరనున్నదని కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ అభివృద్ధి కోసమే కాకుండా ఈ ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలోనూ సీబీఎస్ఈ పాఠశాలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకోనున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.

# సమంత సి.హెచ్.పి లో డి.ఎఫ్.డి.ఎస్ సిస్టం అమలు చేయాలి



*రుద్రంపూర్, ఏప్రిల్ 19 - ప్రభాతవార్త:*

సింగరేణి సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డి.జి.ఎం సోమశేఖర్‌ను కలిసిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్. సి.హెచ్.పి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి సింగరేణిలో సమిష్టి కృషితో అత్యధికంగా బొగ్గు రవాణా చేస్తున్న ఉద్యోగులకు , అధికారులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. సింగరేణి సంస్థ దేశంలో బొగ్గు పారిశ్రామిక రంగంలో అధునాతన టెక్నాలజీని ఉపయోగిస్తూ బొగ్గు ఉత్పత్తి, రవాణా చేస్తుందని తెలియజేశారు. సింగరేణిలో అదునాతన టెక్నాలజీ డి.ఎఫ్.డి.ఎస్.ఎస్ ( డ్రై ఫాగ్ డస్ట్ సపరేషన్ సిస్టం ) డస్ట్ నియంత్రించుటకు త్వరగా అమలు చేసి కార్మికుల ఆరోగ్యం , సంక్షేమానికి కృషి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ , బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు రిషీశ్వరరావు, సీతారామరాజు, బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ), కోటేశ్వరరావు ( ఇంచార్జ్ ఫిట్ సెక్రెటరీ , జే.వి.ఆర్ ఓసి ), నాయకులు రామకృష్ణ , రమేష్ , వెంకన్న , నాగేందర్ రావు , వెంకటేశ్వర్లు , నవీన్ , రత్నాకర్ , మురళి , రమేష్ , నగేష్ , మోహన్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.